Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 3 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి.. సాయంత్రానికి టీచర్ స్థానాల ఫలితాలు**

**‘గ్రాడ్యుయేట్’ స్థానం ఫలితం వెలువడేందుకు 2-3 రోజుల సమయం**

హైదరాబాద్, మార్చి2: రాష్ట్రంలో రెండు టీచర్, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలకు సంబంధించి సోమవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. కరీంనగర్, మె దక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీ చర్, పట్టభద్రుల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కరీంనగర్‌లో జరగనుంది. నల్లగొండ, వరంగల్, ఖ మ్మం నియోజకవర్గానికి సంబంధించిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నల్లగొండలో జరగనుంది. ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కౌంటిం గ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీ సులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

## సీఎం రేవంత్.. కన్ఫ్యూజన్‌లో!




**విమానాశ్రయాలు నిర్మించేది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రం కాదు**

**మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరు తెచ్చారో ప్రజలకు తెలుసు**

**మిగులు ఉన్న తెలంగాణ.. కాంగ్రెస్ వచ్చాక అప్పులపాలు ఎలా అయ్యింది?**

**విమానాశ్రయానికి భూ సేకరణ ఎంత త్వరగా చేస్తారో చూద్దాం!**

**భూమి ఇస్తే రెండున్నరేళ్లలోనే పూర్తి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**రామప్పకు గుర్తింపు వచ్చినప్పుడే మోదీ ఎయిర్‌పోర్టు హామీ ఇచ్చారు**

**వరంగల్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి: కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 2:** విమానాశ్రయాలను నిర్మించేది ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూ సేకరణ మాత్రమే చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టును రాజకీయం చేయొద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడం వల్లే మామునూరు విమానాశ్రయం ఆలస్యమైందని రామ్మోహన్ ఆరోపించారు. ఆదివారం కవాడిగూడలోని కేంద్ర ప్రభుత్వ - 2వ పేజీలో



## తప్పు కేసీఆర్‌దే!

**కృష్ణా జలాలు తరలింపునకు కారణం ఆయనే**

**రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిని రాయలసీమ ఎత్తిపోతల పథకం ఇచ్చిండు**

**మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి ఎందుకు సహకరించడం లేదు?**

**రాష్ట్రానికి మోదీ ఇచ్చిన ఉద్యోగాలు రెండే**

**కాసింనగర్ ఎత్తిపోతల పథకానికి డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి పేరు**

**నాకు రాజకీయ ఓనమాలు నేర్పింది వనపర్తే..**

**అభివృద్ధి చేసి ఆ రుణం తీర్చుకుంటా**

**వనపర్తి బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన**

**వనపర్తి, మార్చి 2:** కృష్ణానది జలాలను ఆంధ్రా కొల్లగొడుతుందంటే దానికి కారణం నాటి సీఎం కేసీఆరే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వెనుకబడిన జిల్లా నుంచి సీఎం అయిన తర్వాత తాను రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత జోలెలు పట్టుకుని దిగిపోండి అంటున్నారని మండిపడ్డారు. వనపర్తితో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, విద్యతోపాటు విద్యార్థి రాజకీయాల్లో ఓనమాలు నేర్పించింది వనపర్తేనని చెప్పారు. అలాంటి వన పర్తిని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైసీ పీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అక్కడికి వెళ్లి రోజమ్మ పెట్టిన రొయ్యలపులుసు తిని రాయలసీమ రతనాలసీమ కావాలని అందుకు తన సహకా రం ఉంటుందని చెప్పి, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పునాది వేశారని ఆరోపించారు. ఎక్కడి నుంచో వచ్చి పాలమూరులో పోటీ చేస్తే గెలిపించిన ఈ ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పండబెట్టాడని దుయ్యబట్టారు. గడిచిన పదేళ్లు ఎస్ఎల్‌బీసీ పనులు చేయకపోవడం వల్లనే 8 మంది ప్రాణాలు పోయాయని ఈ పాపం కేసీఆర్‌ది కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తెలంగాణ ప్రజలపై కిషన్‌రెడ్డి బుసలు

తాను సీఎం అయిన తర్వాత హైదరాబాద్‌లో మెట్రోరైలు విస్తరణ కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పలుమార్లు కలిసి విన్నవించినా అధికారులతో నివేదికలను పంపి నా పట్టించుకోలేదన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ తమిళనాడుకు, కర్ణాటకలోని బెంగళూరుకు శోభ మెట్రోరైలును తీసుకొని వెళ్తుంటే తెలంగాణకు కిషన్‌రెడ్డి ఎందుకు మెట్రోరైలును తీసుకొని రాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని మోదీని కలవడం జరిగిందని, అందుకు - 2వ పేజీలో

### రోబోలను వాడతాం

**టన్నెల్‌లో కార్మికుల జాడ కనిపెడతాం!**

**ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన దురదృష్టకరం**

**విపత్తుల సమయంలోనూ మాపై విమర్శలా ?**

**ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

## ఉగాదికి ‘గద్దర్’ అవార్డులు

**మా ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తుంది**

**నాటకరంగ కళాకారులకు కూడా అవార్డులు**

**డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి**

**ఎల్బీ స్టేడియంలో భక్తరామదాసు జయంతి ఉత్సవాలు**



**హైదరాబాద్, మార్చి 2:** గత దశాబ్ద కాలం పాటు సినిమా కళాకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు ఆరోపించారు. ప్రతి ఏటా ఇవ్వాల్సిన నంది అవా ర్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. తాము అధికారంలోకి రాగానే, కళాకారులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో భాగంగానే గద్దర్ సిని మా అవార్డులను ఈ ఉగాది నుంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటికే దీనికి కావాల్సిన చర్యలు ప్రభుత్వం చేపట్టినట్లు వివరించారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తరామదాసు జ యంతి ఉత్సవాల కార్యక్రమానికి మంత్రి సీతక్కతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ప్రతి ఏటా తమిళనా డు తిరువయ్యూర్‌లో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరిగా ఇకపై ప్రతిఏటా తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా భక్త రామదా సు జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. భక్త రామదాసును స్ఫూ ర్తిగా తీసుకొని అనేకమంది సంగీత విద్వాంసులుగా, వాగ్గేయకారులుగా ఎదగాలని - 2వ పేజీలో



## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

**మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం.. 48 గంటల్లో నీళ్లు విడుదల చేయండి**

**లేకపోతే మంత్రి చాంబర్ ముందు ధర్నా.. బీఆర్ఎస్ నేత కేటీఆర్**

**సిరిసిల్ల, మార్చి 2:** రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్నది కాలం తెచ్చిన కరువు కాదని, కేవలం కాంగ్రెస్ తెచ్చిన కరువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపి, కేసీఆర్‌పై ఉన్న కోపంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ కుట్రపన్నిందని వాపోయారు. సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు సాగునీరు అందక తాము పడుతున్న బాధలను కేటీఆర్‌కు వివరించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి మల్కపేట రిజర్వాయర్‌లోకి వదిలితే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవార ని, మేడిగడ్డ పర్రెను మరమ్మతు చేయించి నీళ్లు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎర్రటి ఎండల్లో కూడా అప్పర్ మానేరు, మిడ్ మానేరు ద్వారా వాగులు, చెరువులు నింపి రైతులను కాపాడామన్నారు. ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని, చూస్తూ ఊరుకోమన్నారు. వచ్చే 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే సంబంధిత శాఖ మంత్రి చాంబర్ ఎదుట ధర్నాకు దిగుతామని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్‌పై కోపముంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప, రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. రైతుబంధును కూడా ఇవ్వడం లేదని, ఈ ప్రభుత్వానికి కరెంట్, నీళ్లు ఇచ్చే తెలివి లేదన్నారు. ప్రస్తుతం మిడ్‌మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయని, ఒక్క టీఎంసీ నీటిని మల్కపేట రిజర్వాయర్‌కు విడుదల చేస్తే ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేయడానికి సరిపోతుందన్నారు. తాగునీటికి 3 టీఎంసీలు మినహాయించినా ఇంకా 13 టీఎంసీలు మిగులుతాయని తెలిపారు. సాగునీళ్లు విడుదల చేయకపోతే, అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు ఉన్నారు.

## మీనాక్షి మార్క్ షురూ?

**కాంగ్రెస్ పార్టీలో మొదలైన ప్రక్షాళన**

**తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌తో సంకేతాలు**


**నియోజకవర్గాల వారీగా సమావేశాలకు ప్లాన్**

**రేపు మెదక్, మల్కాజిగిరి పార్లమెంట్ సమావేశాలు**

**మున్నూరుకాపు నేతల సమావేశంపై ఆరా..?**



**హైదరాబాద్, మార్చి 2:** తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్‌గా మీనాక్షినటరాజన్ రాకతో పార్టీలో మార్పు మొదలైంది. పైరవీలకు తావులేకుండా పార్టీ కోసం పనిచేసేవారికే పదవుల పంపకంలో సముచిత స్థానం ఉంటుందని పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో మీనాక్షి స్పష్టం చేయడంతో.. క్షేత్రస్థాయిలో పనిచేసే క్యాడర్‌లో భరోసా కనిపిస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. పార్టీ లైన్‌దాటి ఎవరైనా వ్యవహరిస్తే వేటు తప్పదనే సంకేతాలను పంపా రనే చర్చ కూడా జరుగుతోంది. దీంతో ప్రభుత్వం, పార్టీలోని నాయకులు తీరులో మార్పు వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పీసీసీ విస్తృతస్థాయి సమా వేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ, ఇక జిల్లాల వారీగా సమీక్షలు, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఈ నెల 4న మెదక్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లో పాత, కొత్త నాయకుల మధ్య సఖ్యత కరువైందని, వాటిని పరిష్కరించే దిశగా - 2వ పేజీలో



# రోబోలను వాడతాం

**నాగర్‌కర్నూల్, మార్చి 2:** అవసరమైతే రోబో లను వినియోగించి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో చిక్కు కున్న కార్మికుల జాడ కనిపెడతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆదివారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లారు. రెస్క్యూ బృందాలతో కలిసి కొంతదూరం సొరంగంలోకి నడిచి వెళ్లారు. రెస్క్యూ ఆపరేషన్‌పై అధికారులను ఆరా తీశారు. సీఎం అనంతరం సహాయక బృందాలకు సలహాలు సూచనలిచ్చారు. తర్వాత నిర్వహించిన సీఎం మీడి యా సమావేశం నిర్వహించారు. సొరంగ ప్రమాదం దేశంలోనే పెద్ద ప్రమాదమని, ఇదొక దురదృష్టకరమైన సంఘటన అని సీఎం పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై బురద జల్లే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. నల్లగొండకు జలాలు తరలించాలన్న లక్ష్యంతో ఉమ్మడి ప్రభుత్వంలోనే ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభమయ్యాయని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పనులను నిర్లక్ష్యంగా వదిలేసిందని ఆరోపించారు. పనుల వద్ద కనీసం విద్యుత్ సౌకర్యమైన కల్పించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిష్ఠాత్మకంగా పనులు ప్రారంభించామన్నారు. ఇలాంటి విపత్తులు సంభవించి నప్పుడు రాజకీయాలకు అతీతంగా ఏకమై సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనాబాధిత కుటుంబాలపై సానుభూతి చూపించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 12 రకాల రెస్క్యూ టీం బృందాలు కార్మికుల జాడ కోసం అన్వేషిస్తున్నాయని, సమస్య ఒక కొలిక్కి రావడానికి మరో మరో రెండు, మూడు రోజులు పడుతుందని రెస్క్యూ అధికారులు చెప్తున్నారని వెల్లడించారు. శ్రీశైలం భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించినప్పుడు నాటి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అక్కడికి అనుమతించలేదని గుర్తుచేశారు. దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టుల పరిధిలో ప్రమాదాలు సంభించి నప్పుడూ అదే పరిస్థితి ఉండేదన్నారు. కానీ.. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నదని, ప్రతిపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరించడం లేదన్నారు. పర్యటనలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఉన్నారు.

# తప్పు కేసీఆర్‌దే!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మంచిగానే ఉన్నాడని కానీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాత్రం తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా తెలంగాణ ప్రజలపై బుసలు కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈడీలు, సీబీఐలు రావొద్దని మోదీ దగ్గర కిషన్‌రెడ్డి ఉన్నాడని, చీకటి మిత్రుడు కేసీఆర్ అధికారం పోయిందన్న బాధ కిషన్‌రెడ్డిలో కనిపిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిందని, గత 11 ఏండ్ల కాలంలో మోదీ కేవలం కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు రెండు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. పాలమూరు బిడ్డలు అమాయకులని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారని.. వాళ్లకు తిక్కలేస్తే బండకేసి కొడుతారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

**మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిందే వనపర్తి**

తెలంగాణ మలిదశ ఉద్యమానికి 2000 సంవత్సరంలో గజ్జె కట్టింది.. కాలు దువ్విం ది. వనపర్తి నుంచే అని, ఆ ఉద్యమానికి ఊ పిరిపోసింది అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. వనపర్తి మండలం కాసింనగర్ ఎత్తిపోతల పథకం కావాలని, చివరి శ్వాస వరకు పేదలకు వైద్యసేవలు అందించిన డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి పేరుపెట్టాలని చిన్నారెడ్డి కోరారన్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు కాసింనగర్ ఎత్తిపోతల పథకానికి డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి, అదేవిధంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరినట్లు ప్రభుత్వ ఆస్పత్రులకు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ జయరాములు, డాక్టర్ బాలకిష్టయ్య పేర్లు పెట్టడం జరుగుతుందని సభపై ఉన్న సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు జారీ చేశారు. వనపర్తి నుంచి గెలిచిన ప్రజాప్రతినిధుల మధ్య ఎలాంటి కక్షలు లేవని, కానీ గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి రాజకీయాలను కలుషితం చేశారని మండిపడ్డారు.

**శిల్పారామం పక్కన 150 స్టాల్స్ ఏర్పాటు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన





తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా పథకాలను అమలు చేస్తున్నామని సీఎం వివరిం చారు. స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వంలో చంద్రగ్రహణం పట్టించి సున్నా, వడ్డీ, పావలా వడ్డీరుణాలను ఇవ్వలేదన్నారు. వనపర్తి సాక్షిగా రూ.1,000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామన్నారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

**స్పీచ్‌కు దూరంగా చిన్నారెడ్డి**

బహిరంగసభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రసంగించలేదు. అధికారికంగా వెలువడిన షెడ్యూల్‌లో రాష్ట్ర ప్రణాళిక చిన్నారెడ్డి స్పీచ్ ఉన్నట్టు పేర్కొన్నాఎందుకు మాట్లాడనివ్వలేదని ప్రశ్నలు తలెత్తాయి. వనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న వర్గపోరే కారణమై ఉండొచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**రూ.879.80కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన**

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పంచా యతీ రాజ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం, మండలాల్లో రూ.40కోట్లతో బీటీ రో డ్లు, నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణానికి రూ.510 కోట్లు, నూతన ఐటీ టవర్ నిర్మాణానికి రూ.22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ.47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, పెబ్బేర్ 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి రూ.11.20 కోట్లు, శ్రీరంగాపురం ఆల యాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.1.5 కేటాయించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పర్యాటక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదు ల్లా కొత్వాల్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్ తా ను విద్యార్థి దశలో కిరాయికి ఉన్న ఇంటికెళ్లి ఓనర్ పార్వతమ్మ, కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి అక్కడి నుంచి తన బాల్యమిత్రులను కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రజాసమస్యలు పరిష్కరించలేని సన్యాసి కేసీఆర్: డిప్యూటీ సీఎం భట్టి**

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి ప్రజాసమస్యలను పరిష్క రించలేని సన్యాసి కేసీఆర్ అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు.


# బీజేపీతో సీఎం పగలు కుస్తీ.. రాత్రి దోస్తీ!

**నేను వివాహ వేడుక కోసమే అబుదాబీ వెళ్లా..**

**క్రికెట్ మ్యాచ్‌కో.. జల్సాల కోసమో వెళ్లలేదు..**

**సీఎం రేవంత్.. లేనిపోని ఆరోపణలు మానుకో..**

**మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్**



**హైదరాబాద్, మార్చి 2:** సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీతో పగలు కుస్తీ.. రాత్రి దోస్తీ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆదివారం 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సహాయక పనులను పరిశీలించేందుకు వెళ్లిన బీజేపీ నేతలకు స్వాగతం పలికి, బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడాన్ని చూస్తే సీఎంకు బీజేపీతో ఎంత దోస్తీ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చేతనైతే కృష్ణా జలాల చౌర్యానికి పాల్పడుతున్న ఏపీ సీఎం చంద్రబాబుపై యుద్ధం ప్రకటించాలని, తద్వారా తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని హితవు పలికారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం తప్ప సీఎంకు ఏమీ తెలియదని మండిపడ్డారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపర మైన విషయాలను ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకే కార్మికులు మృత్యు కుహరం లోకి వెళ్లారని అభిప్రాయపడ్డారు. సీఎంకు నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసి ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.3,900 కో ట్లు ఖర్చు చేసి 2014 23 వరకు ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని, 11.48 కిలోమీటర్ల మేరకు సొరంగం తవ్వించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా నడిచిన రోజుల్లో ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబుకు నాడు రేవంత్‌రెడ్డి ఊడిగం చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబును నొప్పించకూడదనే సీఎం కృష్ణా జలాల చౌర్యంపై నోరు మెదపడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారని గుర్తుచేశారు. గ్రీన్ ట్రిబ్యునల్‌లో దాఖ లైన కేసుల కారణంగా ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు సృష్టించిన అడ్డంకులను బీఆర్ఎస్ ప్రభుత్వం 80శాతం పనులు పూర్తి చేశామని, కేసుల్లేకుండా తమ హయాంలోనే పనులు పూర్తయ్యేవన్నారు. 'దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యేందుకు గత నెల 21న నేను అబుదాబీకి వెళ్లిన. 22వ తేదీన ఎస్ఎల్‌బీ ప్రమాదం జరిగింది. నేను క్రికెట్ మ్యాచ్ చూడడానికో.. జల్సాల కోసమో విదేశాలకు వెళ్లలేదు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సీఎం రేవంత్‌రెడ్డి లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్నారు. సీఎంకు అది మొదటి నుంచీ అలవాటే. ప్రమాదం గురించి పట్టించుకోకుండా సీఎం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పైనే దృష్టి సారించారు. సీఎం ఇప్పటికైనా మాపై లేనిపోని ఆరోపణలు మానుకో' అంటూ నిప్పులు చెరిగారు.

# అసెంబ్లీ, శాసన మండలి ప్రోరోగ్

**గెజిట్ విడుదల చేసిన గవర్నర్**

**త్వరలో ఉభయ సభల సమావేశానికి నోటిఫికేషన్**

**హైదరాబాద్, మార్చి 2:** తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలిని ప్రోరోగ్ చేస్తున్నట్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం గవర్నర్ కార్యాలయం గెజిట్ విడుదలైంది. గతేడాది డిసెంబర్ 9న మొదలైన అసెంబ్లీ 22వ సెషన్‌ను మార్చి 1 నుంచి నిరవధిక వాయిదా వస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. 23వ సెష న్‌కు అసెంబ్లీ, మండలిని సమావేశపరిచేందుకు గవర్నర్ త్వరలో నోటి ఫికేషన్‌ను జారీ చేయనున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించింది. అయితే.. వాటిని ప్రభుత్వం 22న సెషన్‌కు కొనసాగింపుగానే ప్ర భుత్వం నిర్వహించింది. ఇప్పుడు మరోసారి బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని భావించింది. గవర్నర్ ఉభయ సభలను ప్రోరోగ్ చేయడంతో ప్రభుత్వం మరోసారి ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు అవకాశం ఉండదు.

# సీఎం రేవంత్.. కన్ఫ్యూజన్‌లో!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాల సముదాయ భవనంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితో కలిసి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. 'మామునూరు ఎయిర్ పోర్టును ఎవరు తీసుకొచ్చారో ప్రజలకు తెలుసు. అందుకే దీన్ని వారికే వదిలేద్దాం' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చేనాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ.. అప్పులపాలు ఎలా అయ్యిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. 'ప్రజలకు ఇచ్చిన హామీలను ముందు అమలు చేయండి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. మేం మాట ఇచ్చాం. అందుకు అనుగుణంగా వరంగల్ ఎయిర్‌పోర్టును ఇస్తున్నాం. దానికి ఎంత తొందరగా భూసేకరణ చేస్తారో చూద్దాం' అని రామ్మోహన్ అన్నారు. మామునూరు విమానా శ్రయాన్ని కొచ్చి విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దాలంటూ సీఎం రేవంత్ అధికారులను ఆదేశించడంపై స్పందిస్తూ రామ్మోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెసలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశాయని ఆరోపించారు. తెలం గాణను ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఇక్కడ ఏరో స్పేస్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. విమానాలను మనదేశంలోనే తయారు చేసుకోవాలన్నది ప్రధాని మోదీ సంకల్పమని, అలాంటి పరిశ్రమను హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ చెప్పారు. మామునూరు విమానాశ్రయం రన్‌వేకు అవసరమైన 280 ఎకరాల భూమి ని అప్పగిస్తే.. రెండున్నరేళ్లలోనే ఎయిర్‌పోర్ట్ పను లు పూర్తి చేస్తామన్నారు. విమానాశ్రయాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. వరంగల్‌లో ప్రస్తుతం ఎయిర్‌పోర్టు అథారిటీ అధీనంలో ఉన్న 696 ఎకరాల్లో గతంలో ఆసియా ఖండంలోనే (దేశానికి స్వాతంత్ర్యం రాకముందు) అతిపెద్ద



విమానాశ్రయం ఉండేదన్నారు. హైదరాబాద్-శ్రీశైలం సీ ప్లేన్ ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. తెలంగాణ అభి వృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వారధిగా పనిచేస్తున్నారని చెప్పారు. ఉడాన్ యాత్రికన్ కెఫేను హైదరాబాద్ విమానా శ్రయంలోనూ అందుబాటులోకి తెస్తామన్నారు. దీంతో రూ.10కే టీ, కాఫీ, మంచినీటి సీసా, స్వీటు రూ.20కి దొరు కుతాయ న్నారు. దేశవ్యాప్తంగా అన్ని మెట్రో నగరాల్లో రెండో విమానాశ్రయం అందుబాటులోకి వస్తోందని.. బేగంపేట విమానాశ్రయం కూడా భవిష్యత్తులో మరింత వినియోగం లోకి వస్తుందని చెప్పారు. గత పదేళ్లలో దేశంలో విమానా శ్రయాల సంఖ్య 74 నుంచిఏకంగా 150కి చేరుకుందన్నారు. భద్రాచలం, జక్రాన్‌పల్లిలో భౌగోళిక సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక రాగానే విమానాశ్రయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**వరంగల్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయ్: కిషన్‌రెడ్డి**

ఓరుగల్లుకు విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్‌లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు లభించినప్పుడే ప్రధాని మోదీ వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

# రేవంత్, ఉత్తమ్‌లు పూర్తి చేస్తున్నారు

**టన్నెల్‌లో ఇరుక్కుపోయిన 8 మందిని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి**

**కొండగట్టులో 65 మంది, మాసాయి పేటలో 25 మంది చనిపోతే కేసీఆర్‌పై లేవని గొంతు ఇప్పుడెందుకు లేస్తోంది?**

**హరీశ్‌రావుపై తూర్పు జగ్గారెడ్డి ఫైర్**

**బీజేపీ నేతలకు శిక్షణా.. క్రమ శిక్షణా లేదు**

**వారా మాట్లాడేదంటూ ధ్వజం**

**హైదరాబాద్, మార్చి 2:** "ఎస్ఎల్‌బీసీలో ప్రమాదం జరి గితే.. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పోలేదంటూ హరీశ్‌రావు మాట్లాడుతున్నడు. కొండగట్టు ప్రమాదంలో 65 మంది, మాసాయిపేట రైలు ప్రమాదంలో 25 మంది చిన్నారులు చనిపోతే.. కనీసం చూసేందుకైనా కేసీఆర్ వెళ్లలేదు. అప్పుడు కేసీఆర్‌పై లేవని గొంతు.. ఇప్పుడు రేవంత్‌రెడ్డిపై ఎందుకు లేస్తోంది?" అంటూ హరీశ్‌రావును టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి నిలదీశారు. మంత్రులు జూపల్లి, ఉత్తమ్‌లు ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దే ఉండి ప్రతి రోజూ సమీక్షిస్తున్నది హరీశ్‌రావుకు కనిపిం చట్లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వారిలాగా తమది అశ్రద్ధ ప్రభుత్వం కాదని, జవాబుదారీ పాలనన్నారు. టన్నెల్‌లో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగితే.. ప్రతిదాన్నీ తప్పు పట్టాలని, బురద చల్లాలని తపన పడుతున్న హరీశ్‌రావు.. అధికారంలో ఉన్న పదేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఎందుకు తపన పడలేదని నిలదీశారు. గాంధీభవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ ఆదేశాలతో మంత్రి ఉత్తమ్ 8 రోజులుగా ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తూనే ఉన్నారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నాడు వైఎస్ఆర్ ప్రారంభిస్తే.. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌లు పూర్తి చేస్తున్నారన్నారు. పదేళ్లలో కేసీఆర్ కొంత పని చేసినా.. పూర్తి చేయలేక పోయారన్నారు. రేవం త్‌రెడ్డి సీఎం అయ్యాక ఈ ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కిందని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయించాలని ఉత్తమ్, కోమటిరెడ్డి సోదరులు, జానారెడ్డి తదితర ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు.

# ఉగాదికి 'గద్దర్' అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు. నాటక రంగంలో రాణిస్తున్న కళాకారులను కూడా ప్రోత్సహించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. తెలంగాణ నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల విజ్ఞప్తి మేరకు నాటక రంగ కళాకా రులకు అవార్డులు ఇవ్వడానికి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాటక పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు అవా ర్డులు ఇస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రముఖ సంగీత విద్వాంసులు డా.వెంకటేశ్వరరావు, డా.శోభారాజు, కళారత్న పురస్కార గ్రహీతలు హైదరాబాద్ బ్రదర్స్ రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్ హ రిప్రియ, ప్రేమా రామమూర్తి, కోవెల శాంత, డీవీ మోహన్ కృష్ణ పాల్గొన్నారు.


# మీనాక్షి మార్క్ షురూ?

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచన చేయలేదని విమర్శలు ఉన్నాయి. వీటన్నింటికీ చెక్‌పెట్టేందుకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ నేత లందరితో సమావేశం కావాలని నిర్ణయించారు. మొన్నటివరకు ఇన్‌చార్జ్‌గా వ్యవహ రించిన దీపాదాస్ మున్షీ ఇవేమి పట్టించుకోలేదని.. కేవలం హైదరాబాద్‌కే పరిమితం అయ్యారని, సమస్యలపై దృష్టి సారించలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా వచ్చిన మీనాక్షినట రాజన్ మాత్రం అందుకు భిన్నంగా ముందు కెళ్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఐడియాలజీ రాష్ట్రంలో అమలవుతోందని, తద్వారా పార్టీ, ప్రభుత్వ పదవుల్లోనూ కష్టపడేవారికి న్యాయంతోపాటు సామాజిక న్యా యం అమలవుతుందనే వాదన వినిపిస్తోంది. కాగా, బీసీ కులగణన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హనుమంతరావు నివాసంలో ఏర్పాటు చేసిన మున్నూరుకాపు సంఘం నాయకుల సమా వేశంపై మీనాక్షినటరాజన్ ఆరా తీసినట్లు సమాచారం. ఈ సమావేశానికి కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు హాజరుకావడంపై ఏఐసీసీ కొందరు ఫిర్యాదు చేయగా, మీనాక్షి స్పందించారు.

# కార్యకర్తకు కేసీఆర్ ఆర్థిక సాయం

**పార్టీ కార్యకర్తకు కేసీఆర్ ఆర్థిక సాయం**



**హైదరాబాద్, మార్చి2:** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ కార్యకర్త, సోషల్ మీడియా ద్వారా కేసీఆర్ సందేశ్ పేరుతో, పార్టీ కార్యకలాపాలను ప్రజల్లో ప్రచారం చేస్తున్న డోకుపర్తి సుబ్బారావుకు పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థికసాయం అందిం చారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న కేసీఆర్ ఆయన్ను ఎర్రవెల్లి నివాసానికి పిలిపించుకుని వైద్యఖర్చుల కోసం రూ.10లక్షలు అందించారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బలోపేతం బలోపేతం చేయాలి

## - ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్




కుత్బుల్లాపూర్ మార్చ్ 2(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలు నేడు జగద్గిరిగుట్ట- ఆస్ బెస్ట్స్ కాలనీ అడ్డా వద్ద నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడటం జరిగింది. మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులుగా పాల్గొని చర్చల్లో ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి పోరాట ఫలితంగానే నేను భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారని, నిర్మాణ కార్మికులకు సుమారు 13 రకాల సంబంధించి ప్రభుత్వం నుండి సంక్షేమం పొందవచ్చని కానీ నేడు బిజెపి మోడీ ప్రభుత్వం సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు పన్నుతున్నదని కావున భవన నిర్మాణ కార్మికులు సంఘటితమై ఈనెల 28న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సుమారు 5000 కోట్లు ఉన్నాయని వాటిని భవననిర్మాణ కార్మికులకు ఉపయోగిస్తే నెలవారిగా ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వవచ్చని అన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ అర్థాలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, 6000 పెన్షన్ గా ఇవ్వాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని నీ అడ్డాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై అంశాలను తీర్మానాలుగా ఈ మహాసభల సందర్భంగా ప్రవేశపెట్టి వాటి అమలు కోసం పోరాటాల నిర్వహించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డుకు కార్మికుల స్వయంగా వచ్చి వేలిముద్రలు వేసే విధానాన్ని రద్దు కొరకు కూడా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, పరమేశ్వర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సాయిలు, నర్సింగరావు, జంగయ్య, మోహన్ రావు, వెంకటరమణ, సామిల్, ముసలయ్యతోపాటు సుమారు 150 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## రుద్రారం గ్రామ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా 11వ వార్షికోత్సవం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరు మండల రుద్రారం గ్రామంలో సీతారామ ఆంజనేయ స్వామి దేవస్థానంలో నేడు 11వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు ఉదయం అభిషేకం అనంతరం మహా చండీ హెూమం గ్రామ ప్రజలు సుఖశాంతుల అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రతి సంవత్సరం నిర్వహించారు సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం మహా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సీతారామచంద్ర ఆంజనేయ స్వామి ఆశీర్వాదం ప్రజల పైన ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, కురుమ వెంకన్న కమ్మరి పె%శీ%టేష్, పి రామ్ రెడ్డి, మన్నెరాజు, మరియు కమిటీ సభ్యులు,తాజా మాజీ సర్పంచ్ రెడ్డి తాజా మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు, తాజా మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, మన్నే రాజు, మాజీ సర్పంచ్ వెంకన్న, బలరాం,మాజీ ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు భక్తులు మరియు భజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి: నీలం మధు

### ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం..

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: సకల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు, నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం తో పాటు వార్షికోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల్ ప్రజాపరిషత్ అధ్యక్షులు, దుండిగల్ మున్సిపాలిటీ సంఘం ప్రెసిడెంట్ చిన్నంగి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, తలారి వెంకటేశ్, మహేష్, ఉప్పరి కృష్ణ,యాదగిరి, ఎంపీ మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, బాబ్లు, ప్రవీణ్, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### సామాన్యుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం: నీలం మధు ముదిరాజ్

### డాక్టర్లను,నిర్వాహకులను సన్మానించిన నీలం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చున్నారు.

అయితే ప్రజలలో వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యనికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేసే రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుకుని అందుకు తగిన చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనర్థం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన బిగ్ టీవీ - మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి %ణతీ% కిరణ్,మేనేజింగ్ డైరెక్టర్ %ణతీ% లత,డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి,సంతోష్, ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్ , వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను,మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

### మదనం గంగాధర్‌కు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

### తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ




సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి) : స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా బేడ బుడగ జంగం సంచార జాతి వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం చాలా బాధాకరమని, తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ అన్నారు. సామాజిక సమతుల్యం చాలా అవసరమని సంచార జాతులకు చెందిన వర్గాలకు సముచితమైన న్యాయం అభివృద్ధి చేయాలని కోరారు. ఆదివారం బర్కత్పుర లోని మహాకూటమి రాష్ట్ర కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోకల కిరణ్ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన బేడ బుడగ జంగాల సమాజం నుండి వచ్చి వీఆర్ఎస్ తీసుకున్న డిఎస్పి మదనం గంగాధర్ కు ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని అన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ఉప కులాలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇంతవరకు బేడ బుడగ జంగం కులానికి ఇప్పటివరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో ఆ వర్గం దారిద్ర్యరేఖకు దిగువున జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గొల్లపల్లి దయానంద రావు మాట్లాడుతూ సమాజంలో నేటికీ బేడ బుడగ జంగం అత్యంత వెనుకబడి పోయిందని దీనికి రాజకీయంగా ప్రాధాన్యత లేకపోవడమే కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ బేడ బుడగ జంగానికి ఎమ్మెల్సీ పదవి కేటాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ కి కృతజ్ఞతగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో బాలరాజు, కొండ రాజు, కొండలరావు, పుష్పవతి, నవీన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ను కలిసిన తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



శేరిలింగంపల్లి, మార్చ్ 2(వాయిస్ టుడే): బీహెచ్ఈఎల్ రామచంద్రపురం యూనిట్ తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్,మంద కృష్ణ మాదిగ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటుచేసి ముప్పై ఏళ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నో ఫలితాలను సాధించిన సందర్భంగ పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు దేవేందర్ తో మంద కృష్ణ మాదిగ ను కలిశారు. ఈ సందర్బంగ భీహెచ్ఈఎల్ మాదిగ ఉద్యోగుల సంక్షేమం , ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మందకృష్ణ మాదిగ వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ లో ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను అధ్యక్షుడు సురేందర్ వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్న అండగా ఉంటానని మంద కృష్ణ మాదిగ హామి ఇచ్చారు.

## బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తకు ఆర్థికసాయం అందచేత



కత్బుల్లాపూర్ మార్చ్ 2(వాయిస్ టుడే): కత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్, బాచుపల్లి సాయినగర్ లోని బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎండి. సలీం పాషా కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారికీ ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 21వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్, బొబ్బా శ్రీను, నాయకులు, మేడ రామ నరసయ్య, జలగం చంద్రయ్య, బాబు మియా కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం గుడి వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు..శ్రీ చిత్తారమ్మ తల్లి అనుగ్రహంతో ఈ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు..నియోజకవర్గ ప్రజల సమస్యలు ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు..ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, మోటే శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, వీర లాల్, శ్రీనివాసరెడ్డి, గుమ్మడి ఆంజనేయులు, అరువ వెంకట్, భూపతి రెడ్డి, నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవులు ముఖ్యం కాదు.పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండేవారు నాయకులు

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 2(వాయిస్ టుడే) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్స్ సభ్యుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన "ఆత్మీయ సమ్మేళన" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## కేంద్ర రాష్ట్ర పాలకుల వల్ల ఆదివాసి గిరిజనులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు

### ఎస్టీ లకు ఇచ్చిన హామీలను సాధించుకుంటాం......

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల ఐక్యవేదిక....

సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి) గత కొంతకాలంగా కేంద్ర రాష్ట్ర పాలకుల వల్ల ఆదివాసి గిరిజనులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, గిరిజన ఆదివాసి తెగల సమస్యలను పరిష్కరించే దిశగా పాలకులు ప్రభుత్వాలు చొరవ చూపాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాల ఐక్యవేదిక పేర్కొంది. ఈ మేరకు ఆదివారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లోని రాష్ట్ర కార్యాలయంలో ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ ఎల్ రూప్ సింగ్, వైస్ చైర్మన్ లోకి ని రాజు మాట్లాడుతూ బంజారా ఎరుకల కోయ తోటి చెంచు కమ్మర నక్కల రాజ గుండు తెగలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని అభివృద్ధి పరచవలసిన అవసరం పాలకుల పైన ఉందన్నారు. ఆదివాసి గిరిజన తెగల సమస్యలు పరిష్కార సాధనకై ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. 2023లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్టీలకు 16 హామీలు ఇచ్చారని వాటిని సాధించేందుకు సంఘాలు ఐక్యంగా పోరాడుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్టీలకు ఇచ్చిన హామీలను సాధించుకుంటామని అన్నారు.

ఆదివాసి గిరిజన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక ప్రతినిధులు శ్రీరామ్ సదానందం, పివి రమణ, రాము నాయక్, కోనేటి నరసింహ, వనం రమేష్, డాక్టర్ కత్తి మల్లయ్య, రవి నాయక్, రామకృష్ణ, యాదగిరి, సంజీవ్, నరసింహ, వెంకటేశ్వర్లు, మోహన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనను స్వాగతిస్తున్నాం

### గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్




సికింద్రాబాద్ మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి) నీరా కేఫ్ భవనంను గీత కార్పొరేషన్ సంస్థకు అప్పగిస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రకటనను స్వాగతిస్తున్నామని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎలాంటి షరతులు లేకుండా గీత కార్పొరేషన్ సంస్థ నిర్వాహణకు అప్పగించాలని కోరారు. నీరా కేఫ్ అంటే అది కేవలం భవనం కాదని గౌడ కులస్తుల ఆత్మ గౌరవమని, గౌడ సంఘాల ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయకూడదన్నారు. గౌడ సంఘాలు ఎవరికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వంలో ఉన్న గౌడ జాతి బిడ్డలు పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉన్నత స్థానంలో ఉన్నందుకు గౌడ జాతి గర్వపడుతుందన్నారు. గౌడ సంఘాలు తమ కులం కోసం న్యాయమైన హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నాయని తెలిపారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్ పైన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి 10 లక్షల పెంచాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా 14 కోట్లు బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.




## ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటుకై సమావేశాన్ని ఆదివారం రోజు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీని తిరిగి నూతనంగా ఎన్నుకున్నారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడిగా న్యాయవాది మహ్మద్ షకీల్ 2 వ సారి ఎన్నికయ్యారు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇంజనీర్ మీర్ హమీద్ అలీ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నుండి పదోన్నతి పొందారు. రాష్ట్ర కోశాధికారిగా అహ్మద్ అల్ కసేరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా మీరు హమీద్ అలీ మాట్లాడుతూ. . ఎన్నికైన ఐయుఎంఎల్ నుండి 30 మంది సృజనాత్మక పనిచేసే వ్యక్తుల సంఘాన్ని ఏర్పాటు చేశారనీ సభ్యులందరూ ఈ సంవత్సరం చివర్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి తెలంగాణ జిల్లా యూనిట్లు, వార్డు యూనిట్లు, బూత్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తారన్నారు. ఐయుఎంఎల్ అన్ని వర్గాల ప్రజలతో కలిసి పని చేస్తోందన్నారు. డి ఎం సి – దళిత ముస్లిం క్రిస్టియన్ సూత్రంతో పని చేస్తోందనీ ఇది తెలంగాణాలో బాధపడుతున్న ప్రధాన సంఘాలు , చాలా తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉన్నాయనీ ఆ శూన్యాన్ని పూడ్చాలంటే బంగారు తెలంగాణ కలను పూర్తి స్థాయిలో నింపేందుకే ఈ ప్రత్యామ్నాయ పార్టీ ఏర్పాటు అని అన్నారు.

# హక్కుల అమలులో పాలకులు నిర్లక్ష్యం, వివక్ష చూపుతున్నారు

### ఏప్రిల్ 14 నుండి దళిత, బహుజన హక్కుల సాధికారత జాతీయ ప్రచారోద్యమం....

### డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్



సికింద్రాబాద్, మార్చి 02 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఎస్సీ,ఎస్టీ, బీసీ లకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలులో పాలకులు నిర్లక్ష్యం వహిస్తూ.. వివక్ష చూపుతున్నారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 134 వ జయంతి ఏప్రిల్ 14 నుండి జాతీయ స్థాయిలో దళిత బహుజన హక్కుల సాధికారత ప్రచారోద్యమం చెపడుతున్నట్లు డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ తెలిపారు. ఆదివారం రోజు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఎస్సీ ఎస్టీ బిసి సంక్షేమం, అభివృద్ధి, రక్షణ, బడ్జెట్, భూమి ఉపాధి, విద్య, కుల గణన పై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో దళిత బహుజన ఫ్రంట్ వ్యవ స్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బిసి ల పై తరతరాలుగా వివక్ష అణచివేత దొపిడి అన్యాయాలు యదేచ్ఛగా సాగుతున్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపులలో ఖర్చులలో తద్వారా సంక్షేమం అభివృద్ధి లో ఆమడ దూరానికి నెట్టి వెస్తున్నారన్నారు..ఇటివల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లలో అణగారిన వర్గాలకు అన్యాయం చెసి కార్పొరేట్ శక్తులకు బాసటగా నిలిచారన్నారు. దేశ సంపద అదాని,అంబాని లకు దొచి పెడుతున్నారన్నారు, ఉపాధి హామి పరిశోధకులు చక్రధర బుద్ద మాట్లాడుతూ గ్రామిణ ఉపాధి హామి కి నిధులు తగ్గిస్తుందన్నారు. కూలీల డిమాండ్ కు అనుగుణంగా బడ్జెట్ పెంచాలన్నారు. దేశవ్యాప్తంగా పది కొట్ల మంది ఉపాధి కార్మికుల జాబ్ కార్డు తొలగించి అన్యాయం చెస్తుందన్నారు. తెలంగాణ లో 3 లక్షల మంది పనికి వెళ్ళుతున్న కూలీల జాబ్ కార్డు లను తొలగించాలన్నారు. సంక్షెమం హక్కు అని సామాజిక భద్రత ,ఆహర భద్రత ను అమలు చెయాలన్నారు. న్యాయవాది కొరివి వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వాలను మారుస్తున్నారని సామాజిక సంఘాల కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్య ఉద్యమాలను చెపట్టాలనీ తెలుపుకొచ్చారు. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చెస్తూ కుల,మత విద్వెషాలను పెంచుతు సమాజంలో శాంతి సామరస్యం, రక్షణ లను లేకుండా చెస్తున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలలో సైతం ఎస్సీ ఎస్టీ, బిసి ల పై సవతి తల్లి ప్రేమను ఒలకబొస్తున్నారనీ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను నీరు గారుస్తున్నారన్నారు. తెలంగాణ లో దళిత అభివృద్ధి, విద్యా శాఖలకు మంత్రులను నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసశారని, గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ యాక్షన్ ప్లాన్ లను విడుదల చేయడం లేదన్నారు. స్వయం ఉపాధి ఆర్థిక మద్దతు పథకాలు అమలు కావడం లేదని, పేదలకు భూ పంపిణిని విస్మరించారనీ, విద్యకు సరైన నిధులు ఖర్చు చెయకుండా ప్రభుత్వ విద్య పట్ల నిర్లక్ష్యం చెస్తున్నారాన్నారు. విద్యకు 15 శాతం బడ్జెట్ ను కేటాయించాలనీ కోరారు. దేశ స్థాయిలో ఎస్సీ ఎస్టీ బిసి సబ్ ప్లాన్ ల కు చట్టాలు చెసి సంక్షేమం, అభివృద్ధి కి నిధులను జనాభా దామాషా ప్రకారం కేటాయించి, ఖర్చు చేయాలని సదస్సు తీర్మానం చెసిందన్నారు. భారత రాజ్యాంగం పై మనువాదులు కుట్రలను మాని రాజ్యాంగాన్ని అమలు చెయాలన్నారు.. రాజ్యాంగ విరుద్దమైన ఇడబ్లుఎస్ రిజర్వేషన్ లను రద్దు చెసి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లను సక్రమంగా అమలు చేయాలని సదస్సు తీర్మానం చెసింది..

తెలంగాణ, ఆంధ్రలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కాగితాలకె పరిమితమైన బడ్జెట్ లను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని సదస్సు డిమాండ్ చెసింది. దేశ వ్యాప్తంగా బిసి కులగణన చేయాలనీ, తెలంగాణ లొ చెసిన కుల గణనలో లొపాలను సవిరించి బహిర్గతం చేయాలనీ, కుల గణన ప్రకారం జనాభా దామాషా కు అనుగుణంగా చట్ట సభలలో, స్థానిక సంస్థ లలో రిజర్వేషన్ లను అమలు చెయాలనీ, నూతన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ను చేయాలనీ, భూ సంస్కరణలను అమలు చేయాలనీ, జాతీయ విద్య విధానాన్ని ఉపసంహరించాలని, ప్రభుత్వ విద్య పరిరక్షణకు అయా రాష్ట్రాల బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించాలనీ కోరారు. పెండింగ్ పిజులు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్లను విడుదల చెయాలనీ, అంబేద్కర్, పూలే విదేశి విద్యానిధి పథకాన్ని 50 లక్షలకు పెంచాలని సదస్సు డిమాండ్ చెసింది.

సామాజిక భద్రత చట్టాలను సక్రమంగా అమలు చెయాలని.కొత్త రెషన్ కార్డులను జారీ చేయాలన్నారు. జాతీయ గ్రామిణ ఉపాధి హమికూలీలకు రైతు భీమాను వర్తింప చేసి పది లక్షల భీమా సాకార్యాన్ని అమలు చెయాలని సదస్సు డిమాండ్ చెసింది. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు న్యాయ అధికారాలను కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ లపై దాడులను ఆరికట్టి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సదస్సు తీర్మానించింది. చెవెళ్ళ ఎస్సీ, ఎస్టి, కామారెడ్డి బిసి ల డిక్లరేషన్ లను అమలు చేయాలని సదస్సు డిమాండ్ చెసింది. ఈ కార్యక్రమం లో ప్రొపెసర్ పట్టా వేంకటేశ్వర్లు,టివియువి రాష్ట్ర అధ్యక్షుడు యం.వెంకటయ్య, డిబిఎఫ్ తెలంగాణ, ఎపి అధ్యక్షులు రౌతు రమేష్, పూర్ణ చందర్ రావు, ఎపి, తెలంగాణ డిబిఎఫ్ నాయకులు వేమగిరి నరసింహ మూర్తి, చెంగల్రావు, పులి కల్పన, దుబాషి సంజివ్, చంచు రాజెందర్, దాసరి ఎగొండ స్వామి, శారద ఉమ తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు పేద విద్యార్థులకు ఉచిత నోటు బుక్స్ పంపిణీ

సికింద్రాబాద్ మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి) : మున్నూరు కాపు పేద విద్యార్థుల కోసం సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచిగూడ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, మహాసభ మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్, మణికొండ రమేష్ హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం లింగిశెట్టి హనుమంత రావు మాట్లాడుతూ సికింద్రాబాద్ లోని పేద మున్నూరు కాపు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు తోచిన విధంగా పుస్తకాలు స్టేషనరీ అందజేస్తే వారు విద్యలో ఉన్నతంగా రాణిస్తారని చెప్పారు. ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కోసం సంఘం కమిటీ, సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు పేద విద్యార్థుల కోసం సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల శ్రీనివాస్, సతేందర్, ఘర్ష మోహన్,సిరిగిరి పవన్,మాడ ప్రమోద్, బిల్లా కంటి రవికాంత్, కొవ్వూరు వేణుగోపాల్, శతందర్, ఆర్కపల్లి హరికృష్ణ, కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు.. 510 ప్రాంతాల్లో తనిఖీలు

హైదరాబాద్: సాయంత్రం దాటితే మద్యం తాగి, మత్తు పదార్థాలు సేవిస్తూ అలజడి సృష్టిస్తున్న జులాయిల భరతం ఎలా పట్టాలో సైబరాబాద్ పోలీసులు చేతల్లో చూపించారు. శనివారం సాయంత్రం కమిషనరేట్ పరిధిలోని 510 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. రహదారుల వెంట, బహిరంగ ప్రదేశాలు, ఫాంహౌస్‌లు, పబ్బులు, హుక్కా కేంద్రాలల్లో డీసీపీల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 380 మందిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఏకంగా 14 మంది గంజాయి తాగి పోలీసులకు చిక్కారు. పబ్బు ఉల్లంఘనలు– 2, వ్యభిచారం– 26, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినందుకు– 15, న్యూసెన్స్– 57, ఎక్సైజ్ చట్టం–6, గేమింగ్ చట్టం–1, మానవ అక్రమ రవాణా కేసు–1, గ్యాంబ్లింగ్ చట్టం–1, ఫాంహౌస్ ఉల్లంఘన –1 చొప్పున కేసులు నమోదు చేశారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నిలుగొండ వెంకటేష్ గౌడ్



సికింద్రాబాద్/మేడిపల్లి, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే ప్రతినిధి): మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీలో నకీర్తి భాస్కర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిలుగొండ వెంకటేష్ గౌడ్,చిన్న క్రాంతి కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు చిన్న క్రాంతి కాలనీ వాసులు కొండె వెంకటేష్, కోలుకులపల్లి శ్రీనివాస్,మేడ బాపురాజు, విక్రమ్ గౌడ్, సంజీవ లోనరే, సుల్వ రవీందర్,శ్రీనివాస చారి,కోతి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్..

- సివిల్ తగాదాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం
- కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా
- నెలలో ఏసీపీ, ఐదుగురు ఇన్‌స్పెక్టర్‌లపై క్రమశిక్షణ చర్యలు



హైదరాబాద్ 2 మార్చ్( వాయిస్ టుడే ) హైదరాబాద్ సిటీ: పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా.. కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొడమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌వో, డీఐ)లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి, మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎంపీ వద్దిరాజు కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ కరాటేలో అడుగుపెట్టి 50ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ కప్ 2025 పేరుతో ఆదివారం రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి.ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్, గణేష్,సంపత్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్ర, ప్రకాష్,సుమన్ లను గజమాల,శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలను అందజేశారు.కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన, విజేతలైన వారికి ఎంపీ వద్దిరాజు,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు బహుమతులు ప్రదానం చేశారు.



# రోమన్ లిపి ఉర్దూ భాషలో ఖురాన్ విశ్లేషణ

## రచయిత్రి డాక్టర్ అయేషా సుల్తానా పుస్తక పరిచయం, సమీక్ష

### యండి. షఫీ యు జమ

ఖమ్మం, మార్చి 2 ( వాయిస్ టుడే) : తెలుగునాట కవయిత్రిగా, రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా, ఒక ఆంగ్లదినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా జమాతే ఇస్లామి హింద్ కేంద్ర కమిటి సభ్యురాలిగా ప్రసిద్ధిగాంచిన డాక్టర్ అయేషా సుల్తానా ఇటీవల రోమన్ లిపి ఉర్దూ భాషలో విరచిత 'ఫహం ఉల్ ఖురాన్' పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం విడుదల కాకముందే ప్రీ బుకింగ్ లో 500 కాపీలు అమ్ముడు పోయాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ పుస్తకానికి విశేష ఆదరణ లభిస్తోంది. దివ్య ఖురాన్ అనేది అరబ్బీ భాషలో ఆవిర్భవించిన విషయం అందరికి తెలిసిందే.. కాగా ఈ పుస్తకం ఇతర భాషల వారికి అర్థం కావడానిక చాలా మంది ఖురాన్ ను అనువదించారు. ఇదే సమయంలో మరికొంతమంది దీనికి విశ్లేషణాత్మక రీతిలో రచించి పుస్తకానలు ముద్రించారు. ఈ కోవలోనే అయేషా సుల్తానా విశ్లేషణాత్మక పుస్తకమే ఈ 'ఫహం ఉల్ ఖురాన్' అనే పుస్తకం. మార్చి 2వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో అయేషా సుల్తానా భావానువాద పుస్తకం వెలువడడం శుభసుచకం. నేటి కాలంలో చాలా మంది ముస్లింలు ఖురాన్ ను అర్థం చేసుకోవడంలో, దానిని ఆచరించడంలో వెనుకబడిపోవడానిక ప్రధాన కారణం ఆసక్తి లేకపోవడం... కాగా ఈ సమస్యను పరిష్కరించడానికి రోమన్ లిపిలో అనగా ఇంగ్లిష్ లిపి ఉర్దూ భాషలో అనగా ఉర్దూ శబ్ద ధ్వనిలో రూపొందిచిన ఈ పుస్తకం ప్రధాన లక్ష్యం అమ్మాపారా. అమ్మాపారా అనగా ఖురాన్ చివరి భాగం.. ఇందులో ఏకేశ్వరవాదం, పరలోక జీవితం, ప్రవక్త ధర్మం గురించి వివరంగా విశ్లేషించబడింది. ప్రధానంగా ఈ పుస్తకంలో పది అంశాలు ప్రాధాన్యతతో కూడి ఉన్నాయి. అందులో ముఖ్య అంశాలు




1. సురహ్ పేరు దాని అర్థం, 2. ఇది వెలువడిన సందర్భం, అప్పటి పరిస్థితులు., 3. ఏ సమయంలో అవతరించబడింది., 4. సారాంశం, మూలభావం. 5. ప్రాముఖ్యత, సంఘటనలు, సహబాల ఉల్లేఖనలు., 6. భావానువాదం., 7. ఈ సురహ్ నుంచి ఏం నేర్చుకోవాలి. 8. దైనందిన జీవితంలో ఎలాపాటించాలి. 9 ప్రశ్నలు సమాధానాలు. 10 ఆత్మ పరిశీలన కాగా ఈ పుస్తకం కొత్తతరహాలో రచించించడంతో దీనిని పాఠకులు సులభతరంగా అర్థం చేసుకోవడానికి వీలుపడుతుంది. డాక్టర్ ఆయేషా సుల్తానా విశేషణలు పైన పేర్కొన్నవి మాత్రమే కాకుండా ఆమె ఒక ఇస్లామిక్ పండితురాలు. కాబట్టి ఈ విధమైన పుస్తకరచన ఆమెకు సాధ్యపడింది.

రంజాన్ మాసం ప్రారంభం సమయంలోనే ఈ పుస్తకాన్ని తీసుకురావలనుకున్న ఆమె ఉద్దేశ్యం అంతవరకే పరిమితం కాకుండా ఈ పుస్తకాన్ని సులభమైన భాషలో ముఖ్యంగా ఆంగ్ల విద్యాభ్యాసం చేస్తున్నవారికి అర్థం కావడం అమ్మాపారా గురించి వివరణాత్మకంగా విశ్లేషణతో కూడి ఉండడం.., నేటి యువతకు ఇదెంతో ఉపయోగపడడం.., ఇస్లామియ్ జ్ఞాన సమూపార్జనకు ఇదెంతో తోడ్పాటునివ్వడం, పైగా జీవితంలో ఆచరించేందుకు వీలుకల్పించడం, అనే ఇతర ఆమె ఆలోచనలకు కూడా ఇది ఉపయోగపడింది. కాగా

జమాతే ఇస్లామి హింద్ డైరెక్టర్, ఆల్ ఇండియా మస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యురాలు, హదియా ఈ మ్యాగ్జిన్ చీఫ్ ఎడిటర్ అతియా సిద్ధిఖా ఈ పుస్తకానికి ముందుమాట రాస్తూ... ప్రపంచంలో గల అత్యుత్తమ భాషలలో అరబ్బిక్ భాష ఒకటి కాగా ఆ భాషలో తొలుత అవతరించిన ఖురాన్ ఇతర భాషలవారకి అర్థం చేసుకోవడానికి అనేక అనువాదాలు, విశ్లేషణల అవసరం ఏర్పడింది. ఈ రచయిత్రి డాక్టర్ అయేషా సుల్తానా పుస్తకం కూడా ఇలాంటి ప్రయత్నంలో ఒక భాగం. ఉర్దూ భాషను నేటి యువత అర్థం చేసుకోవడంలేదు. అదే విధంగా పూర్తిగా ఇంగ్లిష్ భాషలో కూడా ప్రావిణ్యత లేదు. ఈ నేపథ్యంలో రచయిత్రి ఇటువంటి ప్రయత్నం చేయడం అభినందనీయం అంటూ ప్రశంసించారు.

## 15 నుండి ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

### అర్హులు దరఖాస్తు చేసుకోండి

### మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత



ఖమ్మం, మార్చ్ 2 (వాయిస్ టుడే) : స్థానిక జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం నందు నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు పలు రంగాలలో సమర్ధవంతంగా శిక్షణను అందించాలని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఉచిత భోజన మరియు వసతి సదుపాయలతో ఈనెల 15. నుండి దిగువ తెలుపబడిన కోర్స్ నందు శిక్షణ తరగతులు ప్రారంబించడం జరుగుతున్నది.కావున, ఈ క్రింద తెలిపిన కోర్సులు ప్రాంరంబించుటకుగాను ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి శ్రీమతి. వేల్పుల. విజేత తెలియజేసినారు.

**ప్రారంభంకానున్న శిక్షణలు మరియు అర్హతల వివరములు**

1. టైలరింగ్ – 2 నెలలు – 8వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
2. కంప్యూటర్ (DCA/PGDCA) –2 నెలలు–10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
3. కంప్యూటర్ (TALLY ACCOUNTING) – డిగ్రీ / PGDCA – 2 నెలలు
4. స్పోకెన్ ఇంగ్లీష్ –2 నెలలు –10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
5. మహిళా కార్ డ్రైవింగ్ –2 నెలలు –10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
6. మహిళా ఆటో డ్రైవింగ్–2 నెలలు
–10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
7. బ్యూటీషియన్–2 నెలలు–10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన
8. మగ్గం వర్క్–2 నెలలు –10వ తరగతి పూర్తిచేసినవారు మరియు ఆపైన

కావున పైన తెలిపిన శిక్షణలు పొందుటకు ఆసక్తిగల మహిళలు వెంటనే జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం నందు ది. 10.03.2025 లోపు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా జిల్లా మహిళా ప్రాంగణం అధికారిణి శ్రీమతి. వేల్పుల. విజేత గారు తెలియజేసినారు. ఇట్టి ధరఖాస్తులు చేసుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ మరియు విద్యార్హత సర్టిఫికెట్ కాపీలను వారి యొక్క ధరఖాస్తులకు జతపరచవలెను. ఇతర వివిరాలకు నేరుగా జిల్లా మహిళా ప్రాంగణం, ఖమ్మం ఆఫీస్ నందు సంప్రదించగలరు.:డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళా గ్రూపు సభ్యులకి ప్రత్యేక ప్రాధాన్యత మరియు రాయితీ తో కూడిన లోన్లు కూడా ఇప్పించబడును.



## రమణ గట్టులో భూకబ్జా ఆరోపణలపై ముస్తఫా తీవ్ర ఆగ్రహం

### భూమిని ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్

### జిల్లా మంత్రులను బద నామ్ చెసేందుకు తప్పడు ప్రచారం

### దొంగే దొంగ అన్నట్లు, మతి భ్రమించి మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నేతలు

ఖమ్మం, మార్చి 2 (వాయిస్ టుడే) ఖమ్మం: రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నేతలకు సవాల్ చేశారు. కొద్దీ మంది అరాచక శక్తులు తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే వారు మేము,

ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవుతామని సవాల్ విసిరారు.జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేత చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో రమణగుట్టను తారా స్థాయిలో కబ్జాలు చేసి నిరుపేద ప్రజలను బెదిరిస్తూ,భయభ్రాంతులకు గురిచేసి ,కబ్జా లు అక్రమాలకు తెరలేపి కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు తెలుసు అన్నారు.కాంగ్రెస్ పై తమపై తప్పడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హితవు పలికారు.



## ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ఖమ్మం, మార్చి 2 (వాయిస్ టుడే): ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ ..ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

## సంకుచిత రాజకీయాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి: పల్లా కొండలరావు



ఖమ్మం, ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే ) : ప్రజల మధ్య అనైక్యత పెంచి దోపిడీ చేస్తున్న సంకుచిత రాజకీయాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా నాయకులు బండారు రమేష్ తెలిపారు. బాగుండడం అంటే బాగా డబ్బు ఉండడం కాకూడదని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం మష్టికుంట్ల గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన యువ సమ్మేళనం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ ను పల్లా కొండలరావు, జీవితం – రాజకీయాలు అనే క్లాస్ ను బండారు రమేష్ బోధించారు. తొలుత పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రకృతిని ప్రజలను కాపాడుకునే విధంగా ప్రతి మనిషి పని చేయాలన్నారు. చెత్తని వదిలించుకోవడం, చేస్తున్న మంచి పనిలో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మిగిలే సమయాన్ని కొత్త మంచి పనులు నేర్చుకోవడం కోసం కేటాయించాలన్నారు. ప్రతి రోజూ ఇలా చేయడం ద్వారా ప్రతి మనిషి తనలో దాగి ఉన్న అద్భుతమైన మనిషిని ఆవిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ప్రకృతి పరంగా చైతన్యంతో బాధ్యతగా ప్రవర్తించేలా ఎదగాలన్నారు. బండారు రమేష్ మాట్లాడుతూ మతం పేరుతో ప్రజలను మూఢత్వం వైపు చూసేలా, మతాన్ని రాజకీయాలకు వాడుకునే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రమ ద్వారా జరుగుతున్న ఉత్పత్తి, సంపదలో ప్రజలకు తగిన వాటా రావడం లేదన్నారు. సంపద పంపిణీలో అసమానతలను రూపుమాపే స్వచ్ఛమైన రాజకీయాలకు యువత మద్దతివ్వాలని కోరారు. రాజకీయాలపట్ల అప్రమత్తంగా లేకపోతే ప్రజలు మరింతగా నష్టపోతారని తెలిపారు. పిల్లలమర్రి వెంకట అప్పారావు అధ్యక్షులుగా వ్యవహరించారు. సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ, కందికొండ శ్రీనివాసరావు,అప్పాచారి తదితరులు పాల్గొన్నారు.



## రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

ఖమ్మం, మార్చ్ 3 (వాయిస్ టుడే): కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల్లో విప్లవ ఉద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఎంఎల్ ప్రజా పంథా నాయకునిగా 25 సంవత్సరాలు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినటువంటి నాయకుడు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకురాలు సిహెచ్ శిరోమణి అన్నారు. ఈరోజు ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్ కైకొండయ్యగూడెంలో రవన్న పోస్ట్ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించిన నాయకుడు మైదాన ప్రాంతాల్లో ఉద్యమాన్ని నిర్మించి ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి తన జీవితాంతం అజ్ఞాత జీవితం గడిపిన త్యాగశీలి అయిన నాయకుడని అలాంటి నాయకుడి తొమ్మిదో వర్ధంతి సభను ఖమ్మం లో 9న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నాం సభలో పార్టీ సభ్యులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. నేడు సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రిస్తున్నది సరుకుల మార్కెట్ సమాజాన్ని మనుషుల మనుషులను కలుషితం చేస్తున్నది దేశంలో ఫాసిజం మనువాదం జత కలిసి మతం పేరుతో అగ్నికీలలు రాజేస్తున్నాయని అన్నారు నరేంద్ర మోడీ దేశభక్తి పేరుతో అధికారంలోకి వచ్చి అమెరికా సామ్రాజ్యవాదుల ముందు దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడని దేశ రక్షణ రంగాన్ని దేశ ఆర్థిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతున్నాడని దీనికి విరుగుడుగా ఈ దేశ ప్రజలకు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అందించిన సిద్ధాంత వెలుగులో ప్రజా ఉద్యమాలను నిర్వహించడమే పరిష్కారమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ నగరం నగరనాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు జిక్కుల భరత్ జాలాది లెనిన్ ధరణ్ కృష్ణ బొమ్మకంటి రమేష్ రామనాథం నాగేశ్వరరావు లక్ష్మీనారాయణ చింతీరల నాగయ్య రాచబంటి రవి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చాలి

ఖమ్మం, మార్చ్ 3 (వాయిస్ టుడే) : స్థానిక 31 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి కార్యకర్తల సమావేశంలో ఈ సమావేశానికి శాఖ కార్యదర్శి పటాన్ మస్తాన్ అధ్యక్షతన జరిగినది యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజా సమస్యల మీద సిపిఎం పార్టీ పోరాటంలో కార్యకర్తలంతా కూడా భాగస్వాములై గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని స్థానిక సమస్యల మీద పార్టీ ఇచ్చే పిలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కూడా హాజ రై సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పార్టీకి గత వైభవం తీసుకురావాలని సిపిఎం పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

### – మంద వెంకటేశ్వర్లు



ఖమ్మం, మార్చి 02 ( వాయిస్ టుడే ): రంజాన్ నెల ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో. నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని,అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని,రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదర సోదరీమణుల అందరికీ మంద వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

### ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం మార్చి 2( వాయిస్ టుడే): శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమై..ఆదివారం తెల్లవారున తొలి రోజా (ఉపవాసం) చేపట్టిన సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు. ఇది..శాంతి సామరస్యం, మానవతా విలువలు పరిఢవిల్లే మాసం. ఇది..కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలతో దైవాన్ని ఆరాధించే సమయం. పవిత్ర ఖురాన్ సూక్తులను ఆచరించి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం.





## నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం , మార్చి 2 ( వాయిస్ టుడే ): జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న .జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం , దీనివల్ల చాలామంది పేద ప్రజలకు , విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలి పా రు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాఫె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ ,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.



## జిల్లా ఆవోప నూతన కార్యాలయం ప్రారంభం

స్థానిక కరీంనగర్ వైశ్య భవన్ లో జిల్లా ఆవోప కార్యాలయాన్ని వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . జిల్లా ఆవోప అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిదుర సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ, జిల్లా మహా సభ అద్యక్షులు కన్న కృష్ణ , తోట లక్ష్మణ్ రావు లకు జిల్లా ఆవోప పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అతిథితులు మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడే ఆర్యవైశ్యులను రాజకీయాలకు అతీతంగా గెలిపించు కోవలసిన బాధ్యత మన అందరి పై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు దశరథము, కొత్త ప్రకాశ్, వి రవీందర్, కార్యవర్గ సభ్యుల తోపాటు జిల్లా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శివనగర్‌లో చుక్కలు చూపెడుతున్న కోతులు

### భయాందోళనలో డివిజన్ వాసులు

### పది రోజులలో ముగ్గురిపై దాడి



వరంగల్ ( వాయిస్ టుడే ) 2 :నగరంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. రోడ్లపై పోతున్న బాటసారులపై కూడా కోతులు దాడి చేస్తున్నాయి. మరికొందరు కోతులు దాడి చేయగా పరిగెత్తి కిందపడి గాయాల పాలవుతున్నారు. ఆదివారం 34 డివిజన్ శివనగర్ లో విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల సత్యం తన ఇంటి ముందు ఉన్న కోతుల పక్కనుండి ఇంట్లోకి వెళుతున్న క్రమంలో ఒక్కసారి కోతులు అతని పైకి రాగా భయపడిన తను పరిగెత్తుతూ కింద పడడంతో చేతులకు కాళ్లకు గాయాలయ్యాయి. రోడ్డు పై పడిపోయిన సత్యం పై కోతులు దాడి చేస్తుండగా గమనించిన,స్థానిక కార్పొరేటర్ పిఏ బజ్జురి అంజయ్య స్థానికులతో కలిసి రాళ్లతో కర్రలతో కోతులను భయపెట్టగాఅవి పారిపోయాయి. గత పది రోజులల్లో కోతులు ముగ్గురిపై దాడి చేసిన సంఘటన లు వెలుగు చూశాయి . 34, వ డివిజన్ పారిశుద్ధ కార్మికురాలు గన్నారపు తేజమ్మ, పోలె పాక రాజులపై కోతులు ఇటీవల దాడి చేశాయి. పారిశుద్ధ కార్మికురాలు తేజమ్మ కోతుల దాడిలో తీవ్రంగా గాయపడగా స్థానికులు, జవాన్ 108 ఫోన్ చేసి ఎంజిఎంకు తరలించారు. పోలేపాక రాజు కోతుల దాడిలో గాయపడ్డాడు కోతులు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై, బాటసారులు చేతి సంచులతో వెళ్తుండగా వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు వెల్లడించారు. కోతులు ముక్కుమ్మడిగా ఇంట్లోకి చొరబడి నిత్యావసర వస్తువులు చిందరవందర చేస్తూ గృహస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయని గృహిణిలు వెల్లడించారు. బజ్జురీ అంజయ్య మాట్లాడుతూ శివనగర్ లో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని ముగ్గురే కాకుండా వేరే ప్రాంతంలో కూడా కోతుల దాడులలో పలువురు గాయపడుతున్నారని అంజయ్య తెలిపారు.తక్షణమే మున్సిపల్ అధికారులు కోతులను బంధించి అడవి ప్రాంతాలకు తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి: కెవిఎల్ కాంతారావు



ఖమ్మం, మార్చి 2 ( వాయిస్ టుడే ): సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెవిఎల్ కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావం పెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నాడని అన్నారు. అందుకే మూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెవిఎల్ కాంతారావు మాట్లాడుతూ పదేళ్లుగా మతోన్మాద శక్తులు మూఢనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటిని పెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మా త్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు.

ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృక్ప థాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొత్త కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేదిక చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 1990లో అకడమిక్ కమిటీ ఏర్పడిన తర్వాత నిర్వహించిన స్తంభాద్రి బాలమేళా కార్యక్రమం అందరినీ ఆలోచింపచేసిందన్నారు. 1994లో ఢిల్లీలో జరిగిన నేషనల్ బాల మేళాలో జిల్లా నుండిముగ్గురు పాల్గొన్నారని, ఇదొక చారిత్రక కార్యక్రమమని అన్నారు. మన బడికార్యక్రమం ద్వారా బడికి వెళ్లని వారు, బడిని మానేసిన వారికి రాత్రి పూట బడులు నిర్వహించి 400 మంది విద్యార్థులను ఏడో తరగతి కామన్ పరీక్షలు రాసేలా చేశామన్నారు. సంచారక్ ప్రయోగశాల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో నాలుగన్నరేళ్లుగా నిర్వహించామన్నారు. జూలూరుపాడు మండలంలో సంచార గ్రంథాలయాన్ని రెండేళ్ల పాటు నిర్వహించామన్నారు. ఇంకా అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమంలో జెవివి చురుకుగా పాల్గొందన్నారు. జెవివి కార్యక్రమాలు తెలుసుకున్న నాటి గవర్నర్ కృష్ణకాంత్ ఖమ్మం వచ్చినప్పుడు నాయకులను పిలిపించుకుని మాట్లాడారని, ఇదెంతో గౌరవాన్ని తెచ్చిందనిఅన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చామన్నారు.

దాశరథి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించామని, ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వచ్చిన కవితలతో సంకలనం తీసశామన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దా అనే నినాదం తో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీవపరిణామ సిద్ధాంతంపై సెమినార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం చెకుముకి పత్రికను నిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జెవివి పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివి మొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పొత్తూరి సీతారామారావు, దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ సభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయ ్ణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ, సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు పాల్గొన్నారు.



## అలివేలు సమ్మిరెడ్డికి శ్రీపాదరావు సేవా పురస్కారం

కరీంనగర్, మార్చి 02 (వాయిస్ టుడే): శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రంగస్థల కళాకారుడు అలివేలు సమ్మిరెడ్డికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవా పురస్కార్ 2025 అవార్డును అందుకున్నారు.తెలంగాణ రంగస్థలం కళాకారునిగా అనేక సంవత్సరాలుగా, మరుగున పడ్డ కళలను వెలుగులోకి తెస్తూ ఆయన చేస్తున్న విశేష కృషికి గానూ దుద్దిల్ల శ్రీపాదరావు సేవ పురస్కార్ కి అలివేలు సమ్మిరెడ్డి ఎంపికయ్యారు.కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ చేతుల మీదుగా అలివేలు సమ్మిరెడ్డి సేవా పురస్కర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ పోకార్ట్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానంకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లుచెప్పారు. నిష్కలంక రాజకీయ నాయకులు శ్రీపాద రావు పేరిట కలిగిన సేవ పురస్కారాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. మరుగున పడుతున్న కళలను ప్రోత్సహించడానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఎంతో కృషి చేశారని, మారుమూల పల్లెల్లో ఉన్న కళాకారులకు తగిన చేయూతనిచ్చి ప్రోత్సహించారన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మన మధ్యలో లేకపోయినా ఆయన పేరిట సేవా పురస్కారాలను అందిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

## సందడిగా భట్రాజు ఆత్మీయ సమ్మేళనం

### - సమ్మేళనానికి తరలివచ్చిన బంధుగణం



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 2: జీవిత ప్రయాణంలో నిత్యం బిజీగా గడిపే వారంతా ఒక్కచోట పోగయ్యారు. వృత్తి జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి బంధువులతో ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనం ద్వారా అ న ు బ ం ధ ా ల న ు , బంధుత్వాలను పటిష్టం చేసుకున్నారు. ఆరు తరాల బందు గణమంతా తరలిరాగా కొత్త తరానికి పాత తరాన్ని పరిచయం చేశారు. ఈ అనుబంధాల కలయికకు తొర్రూరు లో నిర్వహించిన భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. పట్టణంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆరు తరాలకు చెందిన 141 కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. తొర్రూరు , గుర్తూరు, వెలికట్ట గ్రామాలకు చెందిన భట్రాజు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మండలంలోని భట్రాజు కుల బంధు గణమంతా ఒక్కచోటికి చేరి ప్రేమ, ఆప్యాయతలను కలబోసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతకు దోహదపడతాయని, కులంలో ఎదిగిన వారు సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు లు కోరారు. పూర్వం రాజుల కాలంలో కవీశ్వరులుగా, మేధో సంపన్నులుగా భట్రాజులు పేరుగాంచారని కొనియాడారు. ఐక్యతతోనే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కుల ప్రముఖులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, కళాధర్ రాజు, కృపాకర్ రాజు, భాస్కర్ రాజు, నారాయణ రాజు, దయాకర్ రాజు, విశ్వధర్ రాజు, అశోక్ రాజు, సత్యాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సభాపతిగా శ్రీపాద రావు అధికార విపక్ష సభ్యులకు ఒకే రకమైన అవకాశాలు ఇచ్చేవారు

**తండ్రికి తగ్గ తనయునిగా శ్రీపాద రావు ఆలోచనలను ఆచరణలోకి తీసుకు వస్తున్న శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లాకు గుర్తింపు తీసుకువస్తున్నారు**

**ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి**



కరీంనగర్, మార్చి 02 (వాయిస్ టుడే): మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు యం. డి.తాజ్ హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని బస్ స్టాండ్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పురుమల్ల శ్రీనివాస్,ఆరెపల్లి మోహన్ మరియు ఇతర నేతలతో కలిసి శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ 1983 మరియు 89లో శాసనసభ్యునిగా నాకు శ్రీపాద రావుతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. నేదురుమల్లి జనార్ధనరెడ్డి అనంతరం తెలంగాణ ప్రాంతం నుండి శ్రీపాద రావు ముఖ్యమంత్రి అవుతారని భావించాము. శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా పనిచేసిన సమయంలో అధికార పక్షం వారికి ప్రతిపక్షం వారికి ఒకే రకంగా అవకాశం ఇచ్చేవారు.వారిని చూస్తే ఒక రకమైన భయము, ఆప్యాయత కనిపించేవి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1985లో ఒకే ఒక్క శాసనసభ్యులుగా గెలిచినవారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసి 89లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యపాత్ర పోషించారు, వెనుకబడిన తరగతుల వారికి అండగా నిలబడిన గొప్ప నాయకులు,గోదావరి నది తీర ప్రాంతం పారిశ్రామిక ప్రాంతానికి అనుబంధంగా ఉన్న అటవీ ప్రాంతమైన మంథని ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడం మామూలు విషయం కాదు, వారి సేవలను భావాలను నేటికీ రాష్ట్రస్థాయిలో గుర్తుంచుకుంటున్నారు, తీవ్రవాదుల దాడిలో వారు బలికావడం దురదృష్టకరం,వారి తదుపరి తండ్రికి తగ్గ తనయుడిగా శ్రీధర్ బాబు వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కలలను నెరవేరుస్తూ శ్రీపాద రావు ఆలోచనలను ఆచరణ రూపకంగా అమలుపరుస్తూ శ్రీధర్ బాబు ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు సమకూర్చడంలో ముఖ్యమంత్రికి సహచరుడిగా అండగా నిలబడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు ఒక గుర్తింపును తీసుకువస్తుండడం గొప్ప విషయంగా భావిస్తూ శ్రీపాద రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించామని అని అన్నారు.దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా నగరంలోని తీగలగుట్టపల్లె రంగినేని గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన శ్రీపాదరావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఇన్నోవేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు వసంత్ కుమార్ సురభి వేణుగోపాల్, నాయకులు వైద్యుల అంజన్ కుమార్ ,ఎండి తాజ్ , మునిగంటి అనిల్,అర్ష మల్లేశం,గంట కళ్యాణి శ్రీనివాస్,కర్ర రాజశేఖర్,పడి శెట్టి భూమయ్య,వంగల విద్యాసాగర్, దన్నసింగ్, బషీరుద్దీన్ ,సిరికొండ శివప్రసాద్,పెద్ది గారి తిరుపతి, మాదాసు శ్రీనివాస్,మూల జయపాల్,దండి రవీందర్,చింతల కిషన్ ,రామిడి తిరుపతి , అబ్దుల్ భారీ, బత్తుల రాజకుమార్,కొట్టే ప్రభాకర్,కుంభాల రాజకుమార్, యనమల మంజుల,పర్వత మల్లేశం జొన్నల రమేష్ , జ్యోతి రెడ్డి,ముల్కల కవిత యోనా,హస్త పురం తిరుమల,కరీం,శిల్పా, ఊరడి లత,స్వప్న శ్రీ పాల్గొన్నారు.





# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా కల్చరల్ ఫెస్ట్

## భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యం

## ఆకట్టుకున్న తెలంగాణ-కేరళ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: చారిత్రక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ- కేరళ రాష్ట్రాలకు సంబంధించిన కళారూపాల సంస్కృతిక ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం చారిత్రక వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో కేరళ మరియు తెలంగాణ జానపద సాంస్కృతిక ఉత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా కూరపాటి హాస్పిటల్స్, లయన్స్ ఇంటర్నేషనల్ 320%ట%, అభయ హాస్పిటల్స్, ముక్తి లేజర్ ఫైల్స్ క్లినిక్ వారు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన కళా రూపాలైన కొల్కలి, ముటీపాటు, తిరువతిర, సాంప్రదాయ జానపద కళలను నృత్య రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అదేవిధంగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాల విశిష్టతను తెలియజేస్తూ యువతులు ప్రదర్శనలు ఇచ్చారు. జన్ను భరత్ మరియు భాస్కర్ సారథ్యంలో ప్రదర్శించిన డప్పు కళారూపాలు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుండి బతుకమ్మ, పింగిలి మహిళా డిగ్రీ కళాశాల నుండి బోనాలు పోతురాజు, వాగ్దేవి కాలేజీ హనుమకొండ అమ్మవారు ప్రదర్శన, కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, అభయ్ హాస్పిటల్ డాక్టర్ గౌతమ్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ల చేతుల మీదుగా కళాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.



## ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది: ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్

ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్, వాయిస్ టుడే : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన, కుర్సిగూడ, నాయకపుగూడా గ్రామాల్లో కాలినడకన దాదాపు 20 కి.మీ దూరం పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**యువతకు వాలీబాల్ కిట్లు, టీ-షర్టు పంపిణీ.......**

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్లు, టీ-షర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మరియు ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని సూచించారు.

**బాలుని పరామర్శ.........**

అనారోగ్యంతో బాధపడుతున్న శంభురావు అనే బాలుని పరామర్శించి, త్వరలో ట్రీట్మెంట్ అయ్యే విధంగా పోలీస్ శాఖ తరపున సహాయం అందిస్తామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న చిన్నపిల్లలతో ముచ్చటించి, బిస్కెట్లు పంపిణీ చేశారు.

**ప్రలోభాలకు లోనుకాకండి... మావోయిస్టులను సహకరించవద్దు.......**

యువత, ప్రజలు మావోయిస్టుల ప్రలోభాలకు లోనుకాకుండా, వారికి సహకరించవద్దని స్పష్టం చేశారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

**విద్యతోనే అభివృద్ధి సాధ్యం.....**

పిల్లలు, యువత ఉన్నత చదువులు చదివి, అభివృద్ధి సాధించాలని సూచించారు. విద్య, వైద్య సహాయం కోసం ఎప్పుడైనా పోలీసులను ఆశ్రయించవచ్చని, పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

**నిషేధిత గంజాయి సాగుపై హెచ్చరిక.....**

గ్రామాల్లో నిషేధిత గంజాయి సాగు చేయవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సీఐ బుద్దె స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



భీమదేవరపల్లి, మార్చి 2,( వాయిస్ టుడే): భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ వేడుకలుయూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గజ్జల రమేష్ ,చిటుకూరి అనిల్ , బొల్లంపల్లి రాజు ,మాడుగుల చింటూ, అరవింద్ గౌడ్ , దిలీప్, %ణయ% రాజు,బొల్లంపల్లి రంజిత్, చిటుకూరి నితిన్, నిఖిల్, మహేష్ ,సందీప్, ,వేణు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ తెలంగాణ రక్తదాన కార్యక్రమాలు అభినందనీయం

**ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు ఐవిఎఫ్ కే గర్వ కారణం..**

**ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్**



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 2 : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహాము ఆధ్వర్యంలో సంవత్సరకాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఈ ఘనతను సాధించిన మొట్టమొదటి సంస్థగా భారతదేశంలో నిలపడం అభినందనీయమని హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ అన్నారు. ఈ విజయానికి కారకులైన తెలంగాణ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ లను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఇప్పటివరకు ఏ సంస్థ సాధించినటువంటి రికార్డును తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయడం ద్వారా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం జరిగిందని,చిన్నారుల ప్రాణాలను కాపాడు కోసం ఇప్పటివరకు 4500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా సికిల్ సెల్ సొసైటీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలకు అందజేయడం సాధారణ విషయం కాదని సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రవన్న వర్ధంతి సభలు జయప్రదం చేయాలి

**న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్**



పాలేరు, మార్చి 2 (వాయిస్ టుడే): ప్రతిఘటన పోరాట యోధుడు, అలుపెరుగని విప్లవ వీరుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అమరులు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )ఏడవ వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా జరపాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కోరారు.నియోజకవర్గంలోని బచ్చోడు గ్రామంలో ఆదివారం జరిగిన మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడుతూ... ప్రజా పోరాటాలలో అలుపెరగని ఉద్యమం చేసి అనేక లక్షల ఎకరాల పోడు భూములను కొట్టించిన మహావీరుడు రాయల సుభాష్ చంద్రబోస్ అని, సుదీర్ఘకాలం పాటు 48 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపిన వ్యక్తని, సిద్ధాంతం కొరకు కడవరకు నిలబడిన వ్యక్తి కామ్రేడ్ రవన్నని పార్టీలో ఎన్ని ఆంతరంగిక పోరాటాలు జరిగిన ఒకే తాటిపై నిలబడి పార్టీని నడిపించడంలో తను క్రియాశీలకంగా పని చేశాడని చీలికలకు పేలికలకు దారి ఇవ్వకుండా ప్రజాయుద్ధ పంథా మార్గంలోనే పార్టీని నడిపించాడని రవన్నను కొనియాడారు. చనిపోయి నేటికీ ఏడు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 11న ఖమ్మంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో వర్ధంతి సభ జరుగుతుందని ఈ వర్ధంతి సభను జయప్రదం కోరుతూ, జిల్లా వ్యాప్తంగా ఆయన వర్ధంతి సభలు గ్రామ, గ్రామాన సభలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే సుబహాన్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి,పోలే పొంగు నాగయ్య,పెర%శీ% వెంకటేశ్వర్లు, మండల నాయకులు బ్రహ్మచారి, శ్రీకాంత్,మల్సూర్, షబ్బీర్,నగేష్,విజయ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎర్రబెల్లికే ఇవ్వాలి



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 2 :రాష్ట్రంలో పదవీ కాలం పూర్తి అవుతున్న నాలుగు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు దక్కే రెండు స్థానాల్లో పార్టీ తరఫున సీనియర్ నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఒక స్థానంలో అవకాశం ఇవ్వాలని ప్రముఖ సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి కోరారు.రాజకీయాల్లో సొసైటీ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, విప్ గా, ఎంపీగా, మంత్రిగా అపారమైన అనుభవం ఉండడమే కాకుండా కింగ్ మేకర్ గా రాజకీయ చతురతతో చక్రం తిప్పి, సమయస్ఫూర్తితో చాకచక్యంగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను పెద్ద పెద్ద నాయకులుగా తయారు చేసి, వారికి పార్టీ పరమైన, రాజ్యాంగ పరమైన ఎన్నో ఉన్నత పదవులను ఇప్పించిన మహా నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశాన్ని కల్పిస్తే, సునాయాసంగా గెలిచి చూపించగలడని దొనికెన అన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అవలంభిస్తున్న పథకానికి సరైన నాయకుడు ఎర్రబెల్లి దయన్నేనని, అవసరమైతే రాజకీయంగా ఏమైనా చేసి గెలిచి చూపించే దమ్మున్న నాయకుడు ఎర్రబెల్లి దయన్నని దొనికెన అన్నారు. శాసనసభలో బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా తప్పకుండా ఒక్క ఎమ్మెల్సీ దక్కుతుండగా, దయన్నకు అవకాశం ఇస్తే బీఆర్ఎస్ మరొక ఎమ్మెల్సీ సీటును కూడా పొందవచ్చునని దొనికెన అభిప్రాయపడ్డారు.

## శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 2: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు.




## టి టిడిపి ఆధ్వర్యంలో పాలాభిషేకం

కాజీపేట, వాయిస్ టుడే: వరంగల్ లో (మామునూరు) ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన సందర్భంగా ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి కి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుమతులు రావడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చిత్రపటాలకు టి టిడిపి వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో టి టిడిపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ఇంకా కావలసిన 294ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి టిడిపి నాయకులు కాలమల్ల మహేందర్, సరస్వతి, రాఘవ, సమ్మయ్య, వినయ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



## స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 2: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలికి తీసుకెళ్లి కరుకు తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు. ఆయన మరణించిన ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు అని కలెక్టర్ అన్నారు. అధికారులు మహనీయుని గురించి కింది స్థాయి సిబ్బందికి కూడా తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, డిఎం సివిల్ సప్లైస్ త్రినాధ్ బాబు , మైనింగ్ శాఖ అధికారి దినేష్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 3 మార్చి 2025



## ఘనంగా అఖిల భారత యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిజన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ అధ్యక్షుడు కాంతాల శివారెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువనేత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా కేక్ కోసి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంతాల శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన సందర్భంగా ఆయనకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని తెలిపారు అంతే కాకుండా వివిధ మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు అన్ని రకాల వర్గాలు రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు అంతే కాకుండా శివశరణ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లి యువజన కాంగ్రెస్ అభివృద్ధికి దోహదం చేయాలని పార్టీలో మరింత ఉత్సాహంతో పూర్తి ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ముంజ శివ సాయి గౌడ్ జక్కుల అనిల్ బోయిన వేణు ప్రధాన కార్యదర్శి అఖిల్ గౌడ్ మరియు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది



## నూతన వధూవరులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆశీర్వాదాలు

పాలేరు, మార్చి 2 (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని ఏదులాపురం,పోలేపల్లి గ్రామాల్లో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల కృష్ణవేణి,ఏదులాపురం మున్సిపల్ నాయకులు కొక్కురాజు,కిషన్ ఖమ్మం రూరల్ మండల నాయకులు ఆడేపుఆంజనేయులు, చారి తదితరులు పాల్గొన్నారు.

## పాస్పోర్టు రూల్స్ మారాయి.. ఇకపై బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి




కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 2: పాస్ పోర్టు నిబంధనల్లో కేంద్రం మార్పులు తీసుకొచ్చింది. 2023 %ాజు% 1న లేదా ఆ తర్వాత పుట్టిన వారు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్ సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. జనన మరణాల ధ్రువీకరణకు రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్ లేదా సంబంధిత అధికారి జారీ చేసిన పత్రం సమర్పించవచ్చని పేర్కొంది. 2023 అక్టోబర్ 1కి ముందు జన్మించిన వారు డీఎల్.టీసీ సంబంధిత అధికారి ద్వారా జారీ అయిన పత్రాన్ని సమర్పించాలని తెలిపింది.

## ఘనంగా తెలంగాణ మాజీ తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యజన్మదిన వేడుకలు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 3 హుస్నాబాద్ ప్రతినిధి : హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర తొలి భూ ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజన్న పుట్టినరోజు వేడుకలను ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు తెలంగాణ రాజన్న అభిమానులు మాట్లాడుతూ మలదశ తెలంగాణ ఉద్యమంలో తను ఎమ్మెల్యే పదవికి అధికార పార్టీ కాంగ్రెస్కు రాజీనామా చేసి తెలంగాణ 4:30 కోట్ల ప్రజల ఆకాంక్షల కోసం తెలంగాణ ఉద్యమ జెండా పట్టుకుని రాష్ట్ర సాధన ఉద్యమంలో బయలుదేరిన తాటికొండ రాజన్న అప్పుడు తెలంగాణ రాజన్న అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగిన సందర్భం గణపురం నియోజకవర్గం లో తిరుగులేని నాయకునిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి అనేక సేవలందించిన దళిత మాదిగ పులిబిడ్డ డాక్టర్ దాటికొండ రాజయ్య యావత్తు రాష్ట్ర మాదిగ జాతీయ అస్తిత్వాన్ని కాపాడంలో వ్యక్తి మాదిగల వాటా పంచుకునే దగ్గర ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిన నాడు మందకృష్ణ మాదిగ వెంట నడిచిన నాయకుడు అని కొనియాడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ రాష్ట్ర అంబేద్కర్ సంఘ కార్యదర్శి సుధాకర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి అంబేద్కర్ సంఘం నాయకులు తెలంగాణ అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మలుగూరి సునీత కాంగ్రెస్ నాయకురాలు గాద పాతశాలల రమేష్ బిఎస్పి నాయకులు చిరంజీవి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తున్నాం

### రాజన్న సిరిసిల్లల జిల్లా రెడ్డి సంఘం నేతలు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కులాల పైన మతాల పైన చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్న తీన్మార్ మల్లన్న భవిష్యత్తులో రెడ్డిల ఆగ్రహానికి గురికాక తప్పదు అని, అక్రమ సంపాదన పైన పడి తనకంటూ ఒక జెండా ఎజెండా లేని వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి మరియు న్యాలకొండ రాఘవరెడ్డి, ఎడమల తిరుమలరెడ్డి, ఎడమల హనుమంత రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, ఎసిరెడ్డి రాంరెడ్డి, ఉమ్మారెడ్డి సత్య నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

సూర్యాపేట: సోమవారం సూర్యాపేట పట్టణానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మొదటిసారి సూర్యాపేటకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రారున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్ వెస్లీ సూర్యాపేటకు వస్తున్న సందర్భంగా ఉదయం 10 గంటలకు కుడకుడ రోడ్డులోని బాలాజీ రైస్ మిల్లు దగ్గర స్వాగతం పలికి సూర్యాపేట పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సూర్యాపేటలో పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తారని చెప్పారు. సిపిఎం పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ, జిల్లా విసృస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## క్యాన్సర్ బారిన పడిన చిన్నారులకు విరాళం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 2 : కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన KAMAREDDY HALF MARATHON 21 కిలోమీటర్ల పరుగు పందెంలో 45o వయసు కేటగిరీ లో 5వ స్థానంలో వచ్చిన గెరిగంటి లక్ష్మీనారాయణలో అనంతరం గెరిగంటి లక్ష్మీనారాయణ కు కాంపిటేషన్ లో వచ్చిన PRIZE WINNER MONEY 5000/- రూపాయలను ని క్యాన్సర్ బారినపడ్డ చిన్న పిల్లల కొరకు పద్మపణి సోసైటీ స్వచ్ఛంద సంస్థ కు విరాళంగా పంపడం జరిగింద ఇట్టి WINNER MEDAL& PRIZE MONEY ని కామారెడ్డి జిల్లా అడిషనల్ SP చైతన్యరెడ్డి IPS మేడం గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ శంకర్ పల్లి పాఠశాలలో ధన్వంతరి ఆయుర్వేద చికిత్స ఆలయము ప్రారంభోత్సవము

చేవెళ్ల..మార్చి 2 (వాయిస్ టుడే)ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ జింగుర్తి వారి ఆధ్వర్యంలో శంకర్ పల్లి లో ఆయుర్వేద నిపుణుల చేత చికిత్స అందించారు.ఈ కార్యక్రమం ప్రతి నెలలో మొదటి ఆదివారం మూడో ఆదివారం శ్రీ సరస్వతి శిశు మందిర్ శంకర్ పల్లి లో అందుబాటులో ఉంటుంది. డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ఎండీ పంచకర్మ ధన్వంతరి ఆయుర్వేద చికిత్స లో నిపుణులు మాట్లాడుతూ... ఈ విధానంలో స్త్రీ లకు మరియు పురుషులకు సంబంధించిన అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి చికిత్స అందించబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కోస్ట్ గార్డ్ రిటైర్డ్ డి ఐ జి అమరేందర్ రెడ్డి, మరియు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్ రెడ్డి కృష్ణారెడ్డి ,శ్రీపాలరెడ్డి దయాకర్ రెడ్డి, సురేష్, నాగిరెడ్డి, కృష్ణయ్య, శోభ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కృష్ణమందిరం వార్షికోత్సవంలో జపాన్ శాస్త్రవేత్త



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 2: కామారెడ్డిలో ప్రసిద్ధిగాంచిన కృష్ణమందిరం వార్షికోత్సం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నేత, జపాన్ శాస్త్రవేత్త డాక్టర్. పైడి ఎల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమందిరం పూజారి మాచాలెబాబా పైడి ఎల్లారెడ్డికి కృష్ణుని జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆకుల కిష్టయ్య, గోపాల్ రెడ్డి, పట్టణ వ్యాపారి ముకుంద్ రావు వున్నారు.

## బైక్‌పై వెళ్తున్న యువకుని ఢీ కొట్టిన ట్రాక్టర్...

### సుమారుగా 10 మీటర్ల వరకు లాకెల్లిన ట్రాక్టర్

### ప్రమాదంలో నుజ్జునుజైన యువకుడి ఎడమ కాలు



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి3హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలోచోటు చేసుకుంది . వివరాల్లోకి వెళితే మోత్కులపల్లి గ్రామానికి చెందిన ఏనుగుల సంతు(25) తన పనులు చూసుకొని మల్లంపల్లి నుండి తన గ్రామం అయినటువంటి మోత్కులపల్లి కు బైక్ పై తిరిగి వస్తుండగా మల్లంపల్లి గ్రామ శివారులో వెనుక నుండి హెవీ లోడ్ తో (బండరాళ్లతో) వస్తున్న ట్రాక్టర్ యువకుడ్ని ఢీకొట్టగా యువకుడు ట్రాక్టర్ టైర్ల మధ్య ఇరుక్కొని సుమారుగా ట్రాక్టర్ 10 మీటర్ల దూరం వరకు లాక్కెళ్ళింది. ఈ ప్రమాదంలో యువకుడి ఎడమకాలు నుజ్జు నుజ్జు అయింది. అది గమనించిన స్థానికులు అంబులెన్స్( 108) కు సమాచారం ఇవ్వగా స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించగా, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఆదర్శ హాస్పిటల్ కి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ శ్రీకాంత్ యువకుడు ట్రాక్టర్ టైర్ల కిందపడ్డాడని విషయం గమనించకుండా సుమారు పది మీటర్ల దూరం వరకు లాకెలడం జరిగిందని, ట్రాక్టర్ డ్రైవర్ శ్రీకాంత్ కు పక్కనే ఉన్న స్థానికులు చెప్పేంతవరకు ట్రాక్టర్ ని ఆపలేదని స్థానికులు చెబుతున్నారు..

# బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### సమాచార సేకరణ కాదు ప్రజల సంక్షేమం కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపిన బిగ్ టీవీ నిర్వాహకులు




వాయిస్ టుడే ప్రతినిధి మార్చి3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వెజిటబుల్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బిగ్ టీవీ వారి సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిత్యం జరిగే వార్తలు, ప్రజా సమస్యలు సమాజానికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమే కాకుండా ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత మెడికల్ క్యాంపులు ప్రజల ఆరోగ్య సమస్యలు త్వరితగతిన తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లోని రైతు బజార్లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో సివిఎం హాస్పిటల్ కరీంనగర్, బాలవికాస సహకారంతో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారు 110 మంది వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలకు డాక్టర్లచే బిపి, షుగర్ టెస్ట్ చేయించుకుని వారికున్న ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు చెబుతూ నివృత్తి చేసుకొని, వారి నుంచి సలహాలు కోరి ఉచితంగా మందులు తీసుకోవడం జరిగిందని,ఇతర దేశాల్లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త, మూత్ర,గుండె పరీక్షలు చేసుకుంటారని, మన దగ్గర కేవలం అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ సమయాన్ని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని, ఇటువంటి మెగా హెల్త్ క్యాంపు లలో ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బిగ్ టివి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం 100కు పైగా ఒకే రోజు ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని, తాత్కాలిక ఆరోగ్య సమస్యల కోసం ఇక్కడ మెరుగైన వైద్య సేవలను అందించి ఉచిత మందులు పంపిణీ చేయడం, అదేవిధంగా ఏమైనా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నట్లయితే వారి హాస్పిటల్ లో సేవలు అందించడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్లు బిగ్ టీవీ అధ్వర్యంలో పేద ప్రజల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎప్పుడు చేయడానికి ముందుంటామని సివిఎం హాస్పిటల్ చైర్మన్ చట్ల శ్రీధర్ అన్నారు. పట్టణంలోని మహిళలకు వివిధ రకాలైన సమస్యల కోసం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు వచ్చి పలు సూచనలు, సలహాలు, వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు ఇవ్వడం, ఇటువంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా చేయాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్. ఈ మెగా హెల్త్ క్యాంపులో సివిఎం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చట్ల శ్రీధర్ ఎండి జనరల్ మెడిసిన్,డాక్టర్ సుస్మిత చట్ల గైనకాలజీ, డాక్టర్ సువర్ణ డిఎమ్ఓ, జి శ్రీధర్ రెడ్డి సివిఎం హాస్పిటల్ ఇన్చార్జ్, శివరాం, రజిత, శిరీష సివిఎం హాస్పిటల్ సిబ్బంది, హుస్నాబాద్ బాలవికాస బాధ్యులు పి. జ్యోతి, ఏ. నిర్మల, టి .శ్రీమతి పాల్గొని వైద్య సేవలను అందించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్ ,బిఆర్ ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హసన్,పున్నసది, కమల, రాజయ్య, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మానేరు ఆయకట్టు పొలాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు/ మార్చి,02: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆయకట్టు చివరి వరకు నీరు అందిస్తున్నమన్నారు. ప్రతిపక్షాలు తమ ఉనికిని కోల్పోతున్నామని భయంతో అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు తస్మాత్ జాగ్రత్త బిఆర్ఎస్ నాయకుల్లారా.. ముస్తాబాద్ మండలంలోని రైతాంగానికి ఆయకట్టు నుండి వచ్చే నీరు అందిస్తూనే ఉన్నా అసత్య ప్రచారాలు చేసి ఓ నాలుగు, ఐదుగురు రైతులను వెంబడి వేసుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈరోజు రైతులు ఆయకట్టు ప్రాంతం దగ్గర కాకుండా బోరుబావుల మీద ఆధారపడి ఉన్న రైతులు భూగర్భ జలాలు అడుగంటి ఎక్కడో తక్కువ పొలాలు ఎండిపోతే దానిని భూతద్దంలో పెట్టి పదేపదే కాంగ్రెస్ అంటూ కరువని అసత్య ప్రచారాలు చేస్తున్నారు .ఈ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చినాక రైతులు రెండు ఎకరాలు సాగు చేసుకునే రైతులు నాలుగు ఎకరాలు సాగుచేస్తున్నారు 10 ఎకరాలు సాగు చేసే రైతు 20 ఎకరాల వరకు సాగుచేస్తూన్నారు అలా చేయడం వల్ల ఎండాకాలం కాబట్టి ఏ ప్రభుత్వం వున్న ఆ విధంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి, అంతేతప్ప మానేరు కాలువ కింద కానీ ఆ ఎక్కడ నుంచి వచ్చే దగ్గర పొలాలు ఎండిపోతున్నాయి అంటూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు.ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ వారంలో రెండు రోజులు ఇక్కడే ఉంటా మీ యోగక్షేమాలు చూసుకుంటా అని చెప్పి ప్రగడపాలు పలికి కనీసం ఈ నియోజకవర్గానికి ఆరోనెలలకు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడకుండా తిరుగుతున్నాడు దయచేసి సిరిసిల్ల నియోజకవర్గం లోని రైతులందరూ కేటీఆర్ పై వాళ్ళ అనుచరుల అసత్య ప్రచారాలపై విరుచుకుపడాలని వాళ్లను ప్రశ్నించి బయటకు గుంజాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నామన్నారు. పక్కన ఉన్న హరీష్ రావు రంగనాయక సాగర్ లాంటి ఎన్నో కాలువలు తవ్వించి చెరువులు నింపుకుంటే మన సిరిసిల్లకు గుండెకాయ అయినటువంటి మానేరులో తట్టెడు మట్టిని తీయలేని సన్నాసి దద్దమ్మ ఎవరైనా ఉన్నారా అంటే అది కేటీఆర్ అని చెప్పక తప్పదన్నారు. పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కనీసం ఈ మానేరు కింది కాలువలను సరి చేయకుండా ఈ సిరిసిల్ల నియోజకవర్గానికి పట్టిన దరిద్రం గా ఉండే కేటీఆర్ ను అడుగడుగునా అడ్డుకోవాలని రైతులను కోరుతున్నామన్నారు. ఏ పదవి ఉన్నా లేకున్నా సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో రైతులు సుభిక్షంగా ఉండాలని నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఇరిగేషన్ అధికారులతో మరియు నేటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ఈ నియోజకవర్గానికి నిరంధిస్తున్నటువంటి కేకే మహేందర్ రెడ్డి కి రైతుల పక్షాన సిరిసిల్ల నియోజకవర్గం పక్షాన మండల ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోకపోతే చర్యకు ప్రతి చర్యలు కూడా ఉంటాయని టిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. రైతులకు ఏదైనా మేలు చేయాలి అని అనుకుంటే కాలువల్లో కూరుకుపోయినటువంటి మట్టిని లేకపోతే చెట్లను తొలగించి పనికిరావాలని టిఆర్ఎస్ నాయకులను కోరుతున్నమన్నారు. అంతేతప్ప నలుగురు జమైన దగ్గర వచ్చి పిచ్చి పిచ్చి అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకోపోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఏఎంసి చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి గారు, వేముల సత్తన్న గారు,రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మట్ట రమణారెడ్డి, ఎద్దెంది మహేందర్,మామిళ్ల శ్రీకాంత్, వెంకట్రావుపల్లి రాజిరెడ్డి, తలారి నర్సింలు, ఆంజనేయులు, రామ్ రెడ్డి, రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని జగదీష్ రెడ్డికి ఆహ్వానం

సూర్యాపేట, మార్చి2 (వాయిస్ టుడే ప్రతినిధి): మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ఈనెల 10 నుండి 15 వరకు జరిగే శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కమిటీ చైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ఆహ్వానం అందించారు. 13వ తారీఖు జరిగే స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి జగదీశ్ రెడ్డి - సునీత దంపతులు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట రాపర్తి మహేష్ కుమార్, డైరెక్టర్లు మంగపండ్ల మల్లికార్జున్, చెరుకుపల్లి బంగారి పెద మల్లయ్య తదితరులు ఉన్నారు.



## అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభం

### - శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి మార్చి 2 ( వాయిస్ టుడే ప్రతినిధి )మండలం లోని ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర దేవస్థానం క్రికెట్ పోటీలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గత ఏడాది జాతర కంటే ఏడాది జాతర అంబరాన్న%శీ%టే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాతరను పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సకల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఆమనగల్ శ్రీ రామలింగేశ్వర దేవాలయా జాతరకు పేరు వచ్చే విధంగా కృషిచేస్తానన్నారు. ఆమనగల్ శ్రీరామలింగేశ్వర దేవాలయం జిల్లాలోని పేరుగాంచిన దేవాలయం గా నిలిచింది. గ్రామ ప్రజలు, పార్టీలకు అతీతంగా జాతరకు విజయవంతం చేసేందుకు కృషి చేసేందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆమనగల్ లిఫ్ట్ ఎల్ 21 చైర్మన్ మిర్యాల బిక్షమయ్య క్రికెట్ పరిచయ వేదికగా నిలిచారు. అంతకుముందు కొండ వెంకన్న జ్ఞాపకార్థం కుమారుడు కొండ సాయి ఆమనగల్లు ఫ్రెండ్ షిప్ యూత్ క్రికెట్ జట్టుకు జెర్సీలను అందించారు. దీంతో దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమములో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్, ఆమనగల్లు మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, దేవాలయ ధర్మకర్తలు వాకిటి బిక్షం,కలమ్మ, పెరుమాండ్ల జోజి,యుగంధర్, కాంగ్రెస్ నాయకులు సబ్బు లింగారెడ్డి, వల్లంపట్ల అబ్రహం, మేక మాణిక్యం, వల్లంపట్ల కోటయ్య, మెరుగు జానీ, పెరుమాండ్ల రమేష్, రావుల విజయ్,బంటు సైదులు, నార్ల అజయ్, పెరపాక సతీష్, కొల్లి దిలీప్,ముండ్ల గంగయ్య, వల్లంపట్ల చిన్న ప్రవీణ్ ,నర్సింగోజు ఆచారి, ఎలగపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



వాయిస్ టుడే/యాదగిరి గుట్ట: తేదీ: 01- 03- 2025 నుండి 11- 03- 2025 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు. ఈరోజు ఉదయం: రెండవ రోజు జ్వాలారోహణం. సాయంత్రం: డా: గరికపాటి నరసింహారావు గారి ప్రవచనాలు యాదగిరిగుట్ట దేవాలయం ఉత్తర గోపురం సమీపంలో జరుగుతున్నాయి అందరూ ఆహ్వానితులే.

## డాక్టర్ ధర్మయ్య కన్నుమూత

### - రేపు ఎల్లారెడ్డిపేటలో అంత్యక్రియలు



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ధర్మయ్య(81) డాక్టర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ భువనగిరిలో తుది శ్వాస విడిచారు. కాగా ఆయన కుమారుడు అడ్వకేట్ వెంకన్న (వెంకటేశ్వర్లు) గత నాలుగేళ్ల క్రితం లివర్ చెడిపోయి మృతి చెందాడు. ధర్మయ్య మృతదేహాన్ని స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేటకు కుటుంబ సభ్యులు తీసుకువస్తున్నారు. రేపు ఎల్లారెడ్డిపేటలో అంతక్రియలకు ఏర్పాటు చేశారు. ధర్మయ మృతి పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, ప్రముఖ ఫోటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.



## ఎల్లమ్మ ఆలయానికి విరాళాలు

### గౌడ సంఘం సభ్యులు అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రాతితో ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సందర్భంగా విరాళాలు సమర్పిస్తున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం రాతితో సుమారు రూ.80 లక్షల వ్యయంతో నిర్మాణం గౌడ సంఘం సమక్షంలో జరుగుతుండగా సోమవారం అదే సామాజిక వర్గానికి చెందిన పందిర్ల లింగం గౌడ్ రూ. 50వేల 116 , గంట బాల గౌడ్ రూ. 50 వేల116, గంట సతీష్ గౌడ్ రూ. 50వేల116, ఘనగోని బాలకిషన్ గౌడ్ రూ. 50వేల 116 లు గౌడ సంఘం అధ్యక్షులు నాగుల ప్రదీప్ గౌడ్ కు సంఘ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు యశస్వి-ప్రకృతిలకు తన ఆశీస్సులు అందజేశారు. ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్య -పల్లవిల కుమారుడు యశస్వి పెళ్లి అనిరుధ్-గాయిత్రిల చిన్న కూతురు ప్రకృతితో ఆదివారం హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, రమేష్,అనుచరుడు వివేక్ పటేల్ లతో కలిసి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు కొమరయ్య-పల్లవి, అనిరుధ్-గాయిత్రి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు కుమారుడు శివ ప్రీతమ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా శ్రీ పాదరావు జయంతి వేడుకలు

### శ్రీ పాదరావు ఆశయాల సాధనకు కృషి
### -ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-02వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎనభై ఎనిమిద వ జయంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక నాయకులతో కలిసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఏపీ శాసనసభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల నాయకునిగా, అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని విజయరమణ రావు పేర్కొన్నారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, అమిరి శెట్టి రాజలింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రెండవరోజు కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

## సాయంత్రం భేరిపూజ,దేవతాహ్వానం నిర్వహించిన అర్చకులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్టబీ పవిత్ర పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు సాయంత్రం భేరిపూజ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు అర్చకులు... మొదట ప్రత్యేక పూజలు,మూల మంత్ర పారాయణలు నిర్వహించి బేరిపూజ,దేవతాహ్వానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు పండితులు...మంగళ వాయిద్యాల హోరులో వేదపండితుల వేద పారాయణాల నడుమ స్వామివారికి బేరిపూజ,దేవతాహ్వానం మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు అర్చకులు. బేరిపూజ లో భాగంగా భేరి వాయిద్యామును ఆరాధన చేసి అ వాయిద్యము ద్వారా వివిధ తాళములతో భగవంతున్ని ఆరాధించారు... నరసింహుడి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించే ఉత్సవాన్ని కనువింపుగా జరిపించి ఆయా రాగ తాళములతో సకలదేవతలను ఆహ్వానించారు అర్చకులు....



